


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

మంగళవారం 29 జూలై 2025

పేజీలు - 11


## జడ్పీటీసీ స్థానాలకు

# నోటిఫికేషన్ !



- పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీలకు నోటిఫికేషన్!
- ఈ నెల 30 న షెడ్యూలు విడుదల
- ఆగస్టు 1న నామినేషన్లకు చివరికి గడువు
- ఆగస్టు 12న పోలింగ్.. 14న కౌంటింగ్

**కడప బ్యూరో - మేజర్ న్యూస్**

జిల్లాలో ఖాళీగా ఉన్న పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నెల 30 న షెడ్యూలు విడుదల కానుంది. ఆగస్టు 1న నామినేషన్లకు చివరి గడువు కాగా, ఆగస్టు 12న పోలింగ్ జరగనున్నట్లు తెలుస్తోంది. ఈ నోటిఫికేషన్ మేరకు.. ఈనెల 30 నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. ఆగస్టు 1న నామినేషన్లకు చివరి గడువు. ఆగస్టు 2న నామినేషన్ల పరిశీలన, 5 వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుంది. అనంతరం అభ్యర్థుల తుది జాబితా ప్రకటిస్తారు. ఆగస్టు 12న పోలింగ్ జరగనుండగా, అవాంఛనీయ ఘటనలు ఇతర సమస్యలతో ..మిగతా 2పేజీలో

## సీఎం పర్యటన...

# విజయవంతం చేయండి



**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**జమ్మలమడుగు - మేజర్ న్యూస్**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో.. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. రాష్ట్ర ప్రభుత్వ విప్ & జమ్మలమడుగు శాసన సభ్యులు సి.ఆదినారాయణ రెడ్డి,జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పేదలకు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 1వ తేదీన జమ్మలమడుగు .నియోజకవర్గ కేంద్రానికి రానున్నారన్నారు. అందులో భాగంగా ..మిగతా 2పేజీలో

## ఆస్తి పన్ను మార్పు...

# ఇక నుండి సులభతరం

**ఆగస్టు 1 నుంచి ఆటో మ్యుటేషన్ అమలు**



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** ప్రజలకు పారదర్శకంగా సులభంగా సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది, దీనిలో భాగంగా తాజాగా నగర పాలక సంస్థల పరిధిలోని ఇల్లు, ఖాళీ స్థలాలు, భవన సముదాయాల్లోని ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన వెంటనే ఆస్తి బదలాయింపు జరిగేలా ఆటోమేటిక్ మ్యుటేషన్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది, తొలుత రాష్ట్రంలోని 17 నగర పాలక సంస్థల్లో ఆగస్టు ఒకటి నుంచి అమలు చేయాలని ..మిగతా 2పేజీలో

## స్వర్ణాంధ్ర లక్ష్యానికి...

# కృషి చేయాలి!

- కేంద్ర రాష్ట్ర పథకాల అమలుకు చిత్తశుద్ధితో పనిచేయాలి
- 20 పాయింట్ ప్రోగ్రామ్ చైర్మన్ లంకా దినకర్
- ఆకాంక్షిత జిల్లాలు, మండలాల కార్యక్రమాల పై జిల్లా సాయి సమీక్ష సమావేశం



**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆకాంక్షలకు అనుగుణంగా వికసిత భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాకారానికి కృషి చేయాలని 20 సూత్రాల అమలు ..మిగతా 2పేజీలో




# భలే కార్డు.. గురూ!

2లో

**మున్సిపల్ కమీషనర్ క్యాంప్ కార్యాలయంలోనే పేకాట**

- నలుగురు ఉద్యోగులు సస్పెండ్
- ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి
- పేకాట వ్యవహారంపై కలెక్టర్ సీరియస్
- క్యాంపు కార్యాలయాలపై పర్యవేక్షణ ఉండాలని అధికారులకు సూచన

**కడప బ్యూరో - మేజర్ న్యూస్**

కడప నగరపాలక సంస్థ కమిషనర్ క్యాంపు కార్యాలయంలో గుట్టుగా సాగుతున్న అసాంఘిక కార్యక్రమాలకు వెలుగులోకి వచ్చాయి. కొంత మంది ఔవుట్ సోర్సింగ్ ఉద్యోగులు మద్యం, పేకాటకు స్థావరంగా మార్చారు. ఆదివారం ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి స్పందించారు. నలుగురు ఉద్యోగులపై వేటు పడింది. ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాలని కమీషనర్‌కు నోటీసు జారీ చేసినట్లు తెలుస్తోంది.

## పెద్దాయనకు ఈసారి

# టికెట్టు దక్కేనా...!



శెట్టిపల్లి రఘురామిరెడ్డి.. ఈ పేరు మైదుకూరు నియోజకవర్గ ప్రజల్లో నాలుగు దశాబ్దాల కాలం నుండీ నానుతున్న పేరు. మాజీ మంత్రి వర్యులు డాక్టర్ డిఎల్ రవీంద్రారెడ్డి కి ప్రత్యర్థి గా పలుమార్లు ఆయనతో పోటీ పడి ఆయన చేతిలో ఎక్కువ సార్లు పరాజితులయ్యారు. గతంలో మైదుకూరు నియోజకవర్గంలో శాసనసభ ఎన్నికల్లో డిఎల్-రఘురామిరెడ్డిగా పోటీ జరిగేది..

3లో

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
మంగళవారం
29 జూలై 2025

# ఆస్తి పన్ను మార్పు ఇక నుండి సులభతరం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం ఆదేశించింది, అందులో కడప నగరపాలక సంస్థ కూడా ఉంది, కడప నగరపాలక సంస్థ పరిధిలో వేళల్లో ప్రైవేట్ అసెస్మెంట్ లో ఉన్నాయి, వీటితోపాటు చాలావరకు ఖాళీ స్థలాలు ఉన్నాయి, గతంలో పోలిస్తే నగరం చాలావరకు విస్తరిస్తుంది, దీంతో నగరంలో స్థిరాస్తుల క్రయవిక్రయాలు కూడా పెరిగాయి, ఈ క్రమంలో ఇల్లు ఖాళీ స్థలాలు కొనుగోలు చేసిన వారు తమ పేర ఆస్తి బదలాయించుకునేందుకు అనేక అవస్థలు పడాల్సి వచ్చేది రిజిస్ట్రేషన్ అనంతరం వారి పేరిట యాజమాన్య హక్కు బదలాయింపునకు మళ్లీ నగరపాలక సంస్థ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి, తదుపరి ఉద్యోగులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి ఆస్తి బదిలాయించి వారి పేరిట పన్ను విధిస్తుంటారు, ఈ ప్రక్రియ పూర్తయ్యేందుకు ఒక్కొక్కసారి నెలలు తరబడి సమయం పడుతుంది, ఈ సమస్యలు గుర్తించిన ప్రభుత్వం ఆటో మ్యుటేషన్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది,

### రిజిస్ట్రేషన్ అయిన వెంటనే బదలాయింపు

ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విధానంలో ఆగస్టు ఒకటి నుంచి రిజిస్ట్రేషన్ అయిన వెంటనే ఆస్తి బదలాయింపు జరుగుతుంది, ఇప్పటి వరకు రిజిస్ట్రేషన్లు సమయంలో పూర్వ ఆస్తి పన్ను బకాయిలు పట్టించుకోకుండా ప్రక్రియ జరిగిపోయేది, తరువాత ఆస్తి హక్కు బదలాయింపు సమయంలో కొనుగోలు చేసిన వారు ఇబ్బందులు పడాల్సి వచ్చేది, కొత్త విధానంలో ఆస్తి పన్ను బకాయిలు పూర్తిగా చెల్లిస్తేనే ముటేషన్ జరుగుతుంది, దీంతో ఆ ఇబ్బందులు కూడా ఉండవు,

### విస్తృత ప్రచారం చేస్తున్నాం



ఆటోమేటిక్ మ్యుటేషన్ విధానం నగరంలో ఆగస్టు ఒకటి నుంచి అమల్లో కి వస్తుంది, ఈ విధానంలో ఇంటి పన్ను, పేరు మార్పు కోసం ప్రజలు నగరపాలక సంస్థ కార్యాలయానికి వచ్చే అవసరం లేదు, దీనిపై విస్తృత ప్రచారం కల్పించేలా సచివాలయ ఉద్యోగులకు ఆదేశాలు జారీ చేశాం,

– మనోజ్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్, కడప,

# పోలింగ్ కేంద్రముల విభజన సమావేశం

## పొలిటికల్ పార్టీ సమావేశం



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం నందు గల 1200 ఓట్లు మించిన పోలింగ్ కేంద్రముల విభజన గురించి సోమవారం పులివెందుల తహసీల్దార్ నజీర్ అహ్మద్ అధ్యక్షతన కార్యాలయం నందు పొలిటికల్ పార్టీ మీటింగ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ కేంద్రాలలో 1200 ఓటర్ల కంటే ఎక్కువగా ఓటర్లను రెండు పోలింగ్ స్టేషన్లో గా విభజించడం మొత్తం పులివెందుల నియోజకవర్గము నందు 8 పోలింగ్ స్టేషను గుర్తించడం జరిగింది. మరియు పాడుబడిన పోలింగ్ స్టేషన్లను అదే స్థానంలో కొత్త బిల్డింగులు పోలింగ్ స్టేషన్లను మార్చడం జరిగినది. ఇందుకు సంబంధించి పొలిటికల్ పార్టీస్ అందర్నీ పిలిచి వారి సమక్షంలో ఆమోదించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పొలిటికల్ పార్టీస్ సభ్యులు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భలే కార్డు.. గురు!

**కడప బ్యూరో – మేజర్ న్యూస్**

కడప నగరపాలక సంస్థ కమిషనర్ క్యాంపు కార్యాలయం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారింది. కొంతమంది ఔవుట్ సోర్సింగ్ ఉద్యోగులు మద్యం, పేకాటకు స్థావరంగా మార్చారు. గుట్టుగా ఈ వ్యవహారం సాగుతోంది. ఔవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉన్నతాధికారుల సహకారం ఉండటంతో వారు ఆడింది ఆట.. పాడిదే పాటగా మారింది. కమిషనర్ బంగ్లాలోనే జల్సాలకు దిగారు. పేకాటను సుదీర్ఘంగా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఆదివారం కూడా కొంత మంది ఉద్యోగులు కమిషనర్ క్యాంపు కార్యాలయాన్ని వేదికగా చేసుకొని మద్యం సేవిస్తూ, పేకాట ఆడుతూ దొరికిపోయారు. ఈ విషయం సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో నగరంలో సంచలనంగా మారింది. దీంతో ఈ విషయం అధికారుల దృష్టికి వెళ్లింది. కాగా.. కడప నగరపాలక సంస్థలో పనిచేయు జూనియర్ అసిస్టెంట్ సి. అరుణ్ రాజ్ పై క్రమశిక్షణ చర్యలలో భాగంగా సస్పెండ్ చేస్తూ... ఇంజనీరింగ్ విభాగంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులైన వి. ప్రేమ్ కార్తీక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, ప్రతాప్ డ్రైవర్, యు. రాజ్ కుమార్ అటెండర్ లను క్రమశిక్షణ చర్యల్లో భాగంగా తక్షణమే విధుల నుండి తొలగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే... కడప నగరపాలక సంస్థలో పనిచేసే జూనియర్ అసిస్టెంట్ సి.అరుణ్ రాజ్, ఇంజనీరింగ్ విభాగంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులైన వి. ప్రేమ్ కార్తీక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ ప్రతాప్ డ్రైవర్, యు.రాజ్ కుమార్ అటెండర్ లు కమిషనర్ వారి క్యాంపు కార్యాలయంలో కమిషనర్ వారు లేని సమయంలో ప్లేయింగ్ కార్డ్స్ ఆడుట ఈ నెల 27 వ తేదీన మీడియాలో ప్రసారం కావడంతో క్రమశిక్షణ చర్యలలో భాగంగా జూనియర్ అసిస్టెంట్ ని సస్పెండ్ చేస్తూ... ఔట్సోర్సింగ్ సిబ్బందిని పూర్తిగా తొలగించడం జరిగింది.

### కింది స్థాయి ఉద్యోగాలే బలి?...

ఈ వ్యవహారం సదరు కార్యాలయ ఉన్నతాధికారులకు తెలిసిందే. అయితే సదరు అధికారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండానే కేవలం ఔవుట్ సోర్సింగ్ ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం ఏమిటని ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. కొద్ది కాలంగా ఈ వ్యవహారం సదరు అధికారికి తెలిసే జరుగుతోందని ఊహాగానాలు సాగుతున్నాయి. అధికారి అండ ఉండటంతోనే కొంత మంది ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఇలా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# స్వర్ణాంధ్ర లక్ష్యానికి కృషి చేయాలి!

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమము చైర్మన్ లంకా దినకరన్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ఆకాంక్షిత జిల్లాలు, మండలాల కార్యక్రమాలు, కేంద్ర ప్రాయోజిత పథకాలు ప్రాజెక్టుల పురోగతి,మౌలిక సదుపాయాల కల్పనలో 20 సూత్రాల కార్యక్రమాల అమలు తీరుపై వివిధ శాఖల అధికారులతో 20 పాయిం ట్ ప్రోగ్రామ్ చైర్మన్ లంకా దినకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 20 పాయింట్ ప్రోగ్రామ్ చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ.. నీతీ ఆయోగ్ ఆధ్వ ర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా వెనుకబడిన జిల్లాలను అభివృద్ధి చేయ డానికి 117 ఆకాంక్ష జిల్లాలను ఎంపిక చేసిందన్నారు. మన రాష్ట్రంలో వైఎస్ఆర్ జిల్లా, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం జిల్లాలను ఎంపిక చేయడం జరిగిం దన్నారు. అందులో భాగంగా ఆయా జిల్లాల్లో సామాజిక స్థాయిని(అభివృద్ధి)... ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ప్రతి మూడు నెలలు, ఆరు నెలలు, సంవత్సరానికి ఒకసారి.. 5 అంశా లకు సంబంధించి.. కీ పారామీటర్ ఇండికేట్ (కెపిఐ) పాయింట్ల ఆధారంగా.. ప్రగతిని లెక్కించడం జరుగుతుందన్నారు. అందులో.. ముఖ్యంగా హెల్త్ అండ్ న్యూట్రిషన్, ఎడ్యుకేషన్ – నైపుణ్యాభివృద్ధి, గృహనిర్మాణం, వ్యవసాయం, పశుపోషణ, మౌలిక సదుపాయాలు మొదలైన శాఖల్లో నిర్దేశిత లక్ష్యాలను సాధిం చడంలో మరింత పురోగతి సాధించాలని సూచించారు. అందుకోసం.. సంబం దిత శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. సం తృప్తి స్థాయిలో నిర్దేశిత లక్ష్యం మేరకు సాధించిన ప్రగతి ఆధారంగా.. ప్రోత్సా హకాలను కూడా భారీ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఆ మేర కు ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అధికారులు బాధ్యతగా వ్యవహరిం చాలన్నారు. అన్ని శాఖల పరిధిలో కొరత ఉన్న సౌకర్యాలు, సదుపాయాలు, అవసరాలను ఎప్పటికప్పుడు సంపూర్తి చేయాలన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ ఇన్నోవేటీవ్ గా ఆలోచించాలన్నారు. వినూత్నమైన ఆలోచనలకు నిర్మాణ రూపం ఇచ్చేందుకు ప్రతిశాఖ సంసిద్ధం అవ్వాలని సూచించారు. కేంద్ర ప్రాయోజిత పథ కాలు, వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలలో పురోగతిపై సమీక్షిం చారు. ప్రధానంగా ఆకాంక్షిత జిల్లాల్లో కన్వర్జెన్స్, కో ఆపరేషన్, కాంపిటీటివ్ తరహాలో ముందుకెళ్లి వెనుకబడిన అంశాలపై దృష్టి సారించి పురోగతి సాధిం చాలన్నారు. ఆకాంక్షిత మండలాల్లో భాగంగా జిల్లాలో రెండు జమ్మలమడుగు, సికెదిన్నె మండలాలను గుర్తించడం జరిగిందన్నారు. ఇక్కడ ముఖ్యంగా గర్భిణీ స్త్రీ లు పౌష్టికాహారం, ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పౌష్టికాహార లోపం, సాయిల్ హెల్త్ వంటి అంశాలపై వెనుకబడి ఉన్నాయని 2024 లో సంపూర్ణ అభియాన్ కార్యక్రమం ఈ మండలాల్లో ఇంప్లిమెంటేషన్ చేయడం ద్వారా వాటిలో పురోగతి సాధించడం వల్ల నీతి అయోగ్ రెండు కోట్లు ప్రోత్సాహక అందించిందన్నారు. ఇందులో సీకే దీన్నే, జమ్మలమడుగులో ఒక్కొక్క కోటి చొప్పున కేటాయించి స్మార్ట్ కిచెన్లను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా జిల్లాలో ప్రధానంగా చేపడుతున్న 10 అంశాలైన 1. జిరో పావర్టీ, 2. ఎంప్లాయిమెంట్, 3. స్కిల్ & హ్యూమన్ రిసోర్స్ డెవెలప్మెంట్, 4. వాటర్ సెక్యూరిటీ, 5. వ్యవసాయం



– అధునాతన సాంకేతికత, 6. గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్, 7. కాస్ట్ ఆప్టిమైజెషన్, 8. ప్రొడక్ట్ పర్ఫెక్షన్, 9. స్వచ్ఛ ఆంధ్ర, 10. డీప్ టెక్ – ఆల్ వాక్స్ ఆఫ్ లైఫ్ అంశాలపై సమీక్షించారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీఎం జన్ ఆరోగ్య యోజన, పీఎం మాతృ వందన యోజన, పోషణ అభియాన్, పీఎం శ్రీ స్కూల్స్, పీఎం కిసాన్ సన్ నిధి, పీఎం ముద్ర యోజన, పీఎం ఆవాస్ యోజన, జల జీవన్ మిషన్, స్వచ్ఛభారత్ మిషన్, ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన, ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన వర్నేషన్ వన్ రేషన్ కార్డ్, పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. జిల్లాలో ప్రధానంగా వ్యవసాయ అనుబంధ రంగాలైన ఉద్యాన పంటల సాగుకు జిల్లాలో అపారమైన వనరులు పుష్కలంగా ఉన్నాయని. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి సాధనలో భాగంగా.. ఆర్థిక పరిపుష్టి, నైపుణ్య అభివృద్ధి అనే అంశాల్లో.. ఫిబ్రవరి 2024 వరకు ఉత్తమ పనితీరు కనబరిచినందుకు గాను జిల్లాకు రూ. 3 కోట్ల నగదు పురస్కారాన్ని నీతీ ఆయోగ్ ప్రకటించిందన్నారు. 2.85 కోట్లతో మహిళ మార్ట్ లు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ లలో లక్పతి దీదీ వంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా మహిళల్లో ఆర్థిక స్వావలంబన జరిగిందన్నారు అలాగే కడప పట్టణంలో ఈట్ స్ట్రీట్ ను ప్రారంభించడం జరిగిందన్నారు అలా అంగన్వాడి కేంద్రాలలో శానిటేషన్, ఆగ్రో మార్కెట్ పనులు జరుగుతున్నాయన్నారు

### జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలి..

అన్ని అంశాల్లో కూడా.. జాతీయ స్థాయిలో జిల్లా మంచి స్థానంలో ముందుకు సాగుతోందన్నారు. జిల్లా అధికారులు, సిబ్బంది సమన్వయంతో వైఎస్ఆర్ జిల్లా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ప్రభుత్వ, రాష్ట్ర పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజల సామాజిక–ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడమే లక్ష్యంగా వినూత్న వ్యూహాలతో చురుకైన పాలన సాగించడం వల్ల నిర్ణీత కాలంలోనే ఆకాంక్షిత జిల్లా లక్ష్య సాధన మరింత సులువుగా మారుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఓ హజరతయ్య, వ్యవసాయ శాఖ జెడి చంద్రనాయక్, పశు సంవర్ధన శాఖ జేడి శారదమ్మ ,ఆర్డబ్ల్యుయస్ ఈఈ ఏడు కొండలు, ఎల్ డి ఎం.జనార్ధన ,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జడ్పీటీసీ స్థానాలకు.. నోటిఫికేషన్!

(మొదటి పేజీ తరువాయి)

ఇబ్బందులు ఎదురైతే13న పోలింగ్ నిర్వహిస్తారు. ఆగస్టు 14న కౌంటింగ్ జరగనుంది. ఫలితాలను ప్రకటిస్తారు. కాగా.. జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి స్థానాలకు ఈ ఎన్నిక జరగనుంది. పులివెందుల జడ్పీటీసీ మహేశ్వరరెడ్డి మృతి చెందడం తో ఈ ఎన్నిక అనివార్యమైంది. అదేవిధంగా ఒంటిమిట్ట జడ్పీటీసీగా ఎన్నికై, ఉమ్మడి కడప జడ్పీ చైర్మన్ గా కొనసాగిన ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి గత శాసనసభ ఎన్నికల్లో రాజంపేట వైసీపీ ఎమ్మెల్యేగా గెలుపొందిన విషయం తెలిసిందే. దీంతో ఒంటిమిట్ట, పులివెందుల జడ్పీటీసీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ రెండు స్థానాలకు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. సోమవారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈనెల 30న షెడ్యూలు విడుదల కానుంది. కాగా.. ఈ రెండు స్థానాలు వైసీపీకి చెందినదే కావడంతో వాటిని తిరిగి దక్కించుకునేందుకు ఆ పార్టీ జిల్లా నేతల ప్రయత్నాలు మొదలుపెట్టగా, పులి వెందుల, ఒంటిమిట్ట స్థానాలను తమ ఖాతాలో వేసుకుని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు శంఖారావం పూరించాలని టీడీపీ నేతలు ప్రయత్నించే అవకాశం ఉంది. ఏది ఏమైనప్పటికీ రెండు జడ్పీటీసీ స్థానాలకు ఆగస్టు 12న పోలింగ్ జరగనుంది.

# వైకాపా, టీడీపీ నాయకులు విమర్శలు ప్రతి విమర్శలు మానండి

### పులివెందుల అభివృద్ధికి తోడ్పడండి - పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీఇన్‌చార్జ్, పట్టణ అధ్యక్షుడు

**పులివెందుల, మేజర్‌న్యూస్:** వైకాపా నాయకులు, టిడిపి నాయకులు, విమర్శలు ప్రతి విమర్శలు చేసుకోవడం మానుకొని పులివెందుల అభివృద్ధికి తోడ్పడాలని పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి , పులివెందుల పట్టణ అధ్యక్షుడు అనిల్ కుమార్ రెడ్డి లుఅన్నారు. ఈ సందర్భంగా వారుసోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వైకాపా టీడీపీ నాయకులు ప్రజలను భయభ్రాంతులను చేసే విధంగా విమర్శలు ప్రతి విమర్శలు చేసుకుంటున్నారని, పులివెందుల ప్రాంత ప్రజలు ఫ్యాక్షనిజాన్ని మానేసి ఆనందంగా ఉన్నారన్నారు. అలాంటి పులివెందుల ప్రాంతంలో మళ్ళీ ఫ్యాక్షను మొదలుపెట్టే విధంగా విమర్శలు ప్రతి విమర్శలు చేయడం చాలా బాధాకరమన్నారు. పులివెందుల ప్రాంతంలో ఫ్యాక్షనిజం రాజారెడ్డి తోనే అంతమైందన్నారు. కన్న తండ్రిని చంపినా కూడా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పులివెందుల ప్రాంత ప్రజలు ఫ్యాక్షన్ ను వీడి సంతోషంగా ఉండాలని ఆయన సిద్ధాంతం అన్నారు. పులివెందుల అభివృద్ధి పైన ఇరు పార్టీ నాయకులు మొగ్గు చూపాలన్నారు. పులివెందుల ప్రాంతంలో మెడికల్ కాలేజీ, వీధి దీపాలు, డ్రైనేజీ సమస్య, జగనన్న కాలనీలోని ఇండ్ల సమస్య అలానే ఉందన్నారు. అలాంటి వాటిపై దృష్టి పెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఓ పక్క వేంపల్లిలో మెయిన్ బజార్లో రోడ్డు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు, అలాగే గండిక్షేత్రం సమీపంలో బ్రాందీ షాపు పెట్టడం ఏమిటన్నారు. ఈ బ్రాందీ షాప్



వలన భక్తులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. శ్రావణమాసం వస్తే దాదాపు 5 కిలోమీటర్ల దూరం వరకు జనాలు ఉండేవారు ఇప్పుడు ఈ బ్రాందీ షాపు ఉండడం వలన మందుబాబులు ఎక్కడ ఉంటారో అని భయాందోళనకు గురి చెందుతున్నారన్నారు. ఎక్కడ చూసినా మద్యం ఏరులై పారుతుంది అన్నారు. తెల్లవారకముందే బ్రాందీ షాపులు తెరుచుకుంటున్నాయన్నారు. ఇలాంటి సమస్యల పరిష్కారానికి దృష్టి పెట్టి ప్రజలకు మేలు జరిగే విధంగా చూడాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ పులివెందుల మండల ఉపాధ్యక్షులు ఖాదర్,బిసి సెల్ పులివెందుల నియోజకవర్గ అధ్యక్షులు నాగరాజు, సాయి, వినయ్, అక్షిత్,వినోద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# నాగరాజా పాలు తాగవయ్య- ఆశీర్వదించవయ్యా

### సంప్రదాయంగా నాగుల చవితి వేడుకలు



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందులలో నాగుల చవితి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా సోమ వారం రిషి స్కూల్ ఎదురుగా ఉన్న స్థానిక షిరిడి సాయిబాబా ఆలయంలో కొలువై ఉన్న పుట్ట వద్ద భక్తులు పుట్టలో పాలు పోసి, నాగదేవతను, ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నాగుల చవితి అనేది సర్ప దేవతలను పూజించే ఒక హిందూ పండుగ. ఈ రోజున, వివాహిత స్త్రీలు తమ పిల్లల శ్రేయస్సు కోసం ఉపవాసం ఉండి, నాగదేవతకు పూజలు చేస్తారు. పుట్టలో పాలు పోసి, ప్రత్యేక నైవేద్యాలు సమర్పిస్తారు. ఈ పండుగను రెండు తెలుగు రాష్ట్రాలలో, ఇతర ప్రాంతాలలో కూడా ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఆలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. మహిళలు ఉపవాసాలుండి, నాగదేవతను పూజించి, తమ కుటుంబాల శ్రేయస్సును కోరుకుంటారు. ఈ పండుగను పురస్కరించుకుని, ప్రజలు తమ ఇళ్ళలో కూడా ప్రత్యేక నైవేద్యాలు తయారుచేసి, కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఆన్లైన్ బెట్టింగ్ ముఠా పట్టు

### యువతను రక్షించే దిశగా కీలక అడుగులు
### ఎస్సై పెద్ద ఓబన్న నేతృత్వంలో పోలీసులు




**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గోటూరు పొలాల సమీపంలో జరిగిన అక్రమ ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ కార్యకలాపాలను వల్లూరు ఎస్ఐ పెద్ద ఓబన్న పోలీసులతో సమయస్ఫూర్తిగా గుర్తించి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు, ఈ తనిఖీల్లో వల్లూరు కి చెందిన కాలేశావల్లి, ఈశ్వర్ రెడ్డి, రెడ్డి కిషోర్ యాదవ్ లు అనే ముగ్గురు ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ఆడుతుంటే పట్టుకొని వారి వద్ద నుంచి 18500 నగదు మరియు రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు, అక్రమ కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి)



సీఎం పర్యటన విజయవంతం చేయాలన్నారు. జమ్మలమడుగు మండలంలోని గూడెం చెరువు గ్రామంలో పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేస్తారన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ దారుల కుటుంబ ఆర్థిక స్థితిగతులపై ఇంటరాక్షన్ ఉంటుందన్నారు. కాగా ముఖ్యమంత్రి పాల్గొనే అన్ని కార్యక్రమాలకు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు పాటించేలా సంబందిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలనన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్ధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 31 వ తేదీ సాయంత్రం నాటికి ముఖ్య మంత్రి పర్యటన కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలనన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా విధులు కేటాయించిన అధికారులందరూ.. ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పక పాటించాలన్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా వుండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భద్రతా, పార్కింగ్ అంశాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రధానంగా విద్యుత్, రహదారులు, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, ఏర్పాట్లతో పాటు పోలీసు, ఫైర్, ఏమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్‌ను కూడా అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని డిఎల్పిఓ ను మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు, హెల్ప్ డెస్క్, గ్రీవిన్స్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖాధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ విప్ మరియు జమ్మల మడుగు శాసన సభ్యులు మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తేదీ ముఖ్యమంత్రి పర్యటన ను విజయవంతం చేయుటకు జిల్లా అధికారులందరూ కృషి చేయాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు లో భాగంగా పటిష్ఠ బ్యారికేడింగ్ వ్యవస్థను ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో.. జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీఓ లు సాయి శ్రీ, చంద్రమోహన్, చిన్నయ్య, మెప్మా,డీఆర్డీఏ, డ్వామా పీడీలు కిరణ్ కుమార్, రాజ్యలక్ష్మి, అదిశేషారెడ్డి, ఎస్డీసీ లు వెంకటపతి, రంగస్వామి, డిఎంహెచ్ఓ డా.నాగరాజు, జెడ్పీ సీఈవో ఓబులమ్మ, పోలీసు, ఫైర్, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాయనకు ఈసారి టికెట్టు దక్కేనా...!

**ఖాజీపేట మేజర్‌న్యూస్ :**

కానీ రాష్ట్ర విభజనానంతరం డిఎల్ రాజకీయంగా స్తబ్దంతగా ఉండటంతోనూ అదే సమయంలో ఆర్థిక స్థితివంతుడు పుట్టా సుధాకర్ యాదవ్ తెదేపా లో చేరి బలవమైన నేతగా ఎదగటంతో పుట్టా %జం% రఘురామిరెడ్డి గా దశాబ్దన్నర్ర కాలంనుండి పోటీ జరుగుతోంది. ఇంతటి సుదీర్ఘ రాజకీయ నేపథ్యమున్న రఘురామిరెడ్డి కి వచ్చే ఎన్నికల్లో టికెట్ దక్కడం లేదన్న వార్తలు నియోజకవర్గంలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. వాస్తవ పరిస్తితులను విశ్లేషకులు విశ్లేషిస్తుంటే నిజమే అనిపిస్తుంది . మైదుకూరు నియోజక వర్గం లో మొత్తం ఐదు మండలాలు ఉండగా అందులో మూడు మండలాల నాయకులు ఇప్పటికే రఘురామిరెడ్డి రెడ్డికి వ్యతిరేకంగా గళమెత్తారు. ఇదే సమయాన కడప జెడ్పీ చైర్మన్ ముత్యాల రామగోవింద రెడ్డి మైదుకూరు టికెట్ కోసం యత్నాలు ప్రారంభించారని అంచనా. ఈ విషయం గ్రహించిన రఘురామిరెడ్డి గత కొద్దికాలంనుండీ రామగోవిందరెడ్డి తో అంటీముట్టనట్లు ఉన్నారని సమాచారం . ఆర్థిక స్థితివంతుడు , పాతకాపు , నియోజకవర్గ ప్రజలకు పరిచయం చేయక్కర్లేని నేత , ప్రతి మండలంలో తనదయిన బలమైన వర్గాన్ని కలిగిన మరియు నాయకులందరితో చక్కటి సంబంధ బాంధవ్యాలు కలిగిన బలమైన నేత కావడం గోవింద రెడ్డి కి కలసి వచ్చే అంశాలు. ప్రతి మండలంలో నాయకులతో విభేదాలు కలిగిన రఘురాముని కంటే అందరివాడుగా ముందుకెళ్తున్న రామగోవిందుడే మేలని అధిష్టానం అంచనా అని విశ్లేషణ. గతంలో నియోజకవర్గంలో ఏ కార్యక్రమనికైనా జెడ్పీ చైర్మన్ తో సహా కలసి హాజరయ్యే మాజీ ఎమ్మెల్యే కొద్దికాలంగా ఆయన్ను పక్కన పెడుతూండటం విశేషం . శనివారం నాడు వైకాపా కార్యకర్తల సమావేశం బ్రహ్మంగారి మఠం నందు నిర్వహించాల్సి ఉండగా జెడ్పీ చైర్మన్ రామగోవిందరెడ్డి తన పూర్వ పరిచితులు , రాజకీయ స్నేహితులు అయిన మాజీ ఏపీఐఐసీ డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి మరియు ఆయన అనుచరులైన దాదాపు పన్నెండు పంచాయితీల సర్పంచ్ లు , ఎంపీటీసీ లను కార్యక్రమానికి ఆహ్వానించారు. ఖాజీపేట మండలంలో దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి, దుగ్గిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి లు ఆది నుండి పార్టీకి బలమైన సేవాలందిస్తూ తన సొంత అన్న అయిన డిఎల్ ని సైతం విభేదించి పార్టీ పక్షాన నిలబడి మండలంలో పార్టీ బలోపేతం చేయటంలో తమదైన పాత్ర పోషించారు. వాసు మరణం తర్వాత పార్టీ బాధ్యత తీసుకున్న గంగాధర రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపా విజయానికి మూలకారణ మయ్యాడు. మాజీ ఎమ్మెల్యే తీరు నచ్చని దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి గత కొంతకాలంగా ఆయనకు దూరంగా ఉన్నారు కానీ పార్టీ పట్ల తన విధేయత ని వ్యక్తపరుస్తూ ఉన్నారు. మండలంలోని కొంత మంది తృతీయ శ్రేణి నాయకులు గంగాధర్ రెడ్డి తన సర్పంచులు , ఎంపీటీసీ లతో సహా పార్టీ వీడనున్నారు అన్న పుకార్లు పుట్టించినా తామెప్పటికీ పార్టీకి విధేయులమేనని ప్రకటించారు. అలాంటి గంగాధర్ రెడ్డి ని మఠం లో జరగనున్న కార్యకర్తల సమావేశానికి జెడ్పీ చైర్మన్ ఆహ్వానించటంతో ఉలిక్కిపడ్డ రఘురామిరెడ్డి గంగాధర్ రెడ్డి సమావేశానికి వస్తే నేను రాను అని చెప్పుకొచ్చారు. పార్టీకి పెద్దదిక్కుగా ఉంటూ పార్టీ లో అందరితో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్ళాల్సిన పెద్దాయన తన నియోజకవర్గములోని ప్రతి మండలంలోని నాయకులతో వైరాన్ని ఏర్పరచుకుంటూ పోతుండటం వైకాపా అధిష్టానం సైతం సునిశితంగా గమనిస్తున్నట్లు సమాచారం. కూటమి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే చక్కని వ్యూహాలు రచిస్తూ ఎత్తులకు పైఎత్తులు వేస్తూ రాజకీయ చతురత కలిగిన సీనియర్ నాయకులు అయిన దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి లాంటి నాయకుల్ని , ఖాజీపేట మండలంలో వైకాపా కి వెన్నెముకలా నిలచిన రహ్మత్ ఖాన్ పల్లి ఇరగంరెడ్డి నాగేశ్వర రెడ్డి , అంజనేయకొట్టాలు పెద్దిరెడ్డి , కొత్తపేట గోపాల్ రెడ్డి , రావులపల్లి శివరామిరెడ్డి , త్రిపురవరం సుబ్బారెడ్డి , అగ్రహారం జంగిటి శివ, ముతులూరు పాడు బాబు రెడ్డి ఇలా మండలంలోని ఆర్థిక పరిపుష్ఠి కల పార్టీకోసం సొంత సొమ్మును సైతం వెచ్చించగల సర్పంచ్ లు , ఎంపిటిసి లు హేమాహేమీలైన నాయకులని దూరం పెట్టడం రఘురామిరెడ్డి కి మైనస్ గా మారుతోంది. ఒకప్పుడు డిఎల్ వర్గీయులు గా పనిచేసిన రామగోవింద రెడ్డి కి గంగాధర రెడ్డి యొక్క వ్యూహాత్మక ఎత్తుల గురించి అవగాహన కలిగి ఉండటంతో ఆయనతో చక్కటి స్నేహసంబంధాలను నెరుపుతూ దానితో పాటుగా నియోజకవర్గ వ్యాప్తంగా తన వర్గాన్ని బలపరుచుకుంటూ చాపకింద నీరులా రఘురామునికి పక్కలో బల్లెంగా తయారయ్యారు. నియోజక వర్గంలోని ప్రతి మండలంలోని అగ్రభాగ నాయకులు తాము అధికారంలో ఉండగా ఏ పనికి పలకనీ, కార్యకర్తలను , నాయకులను పట్టించుకోని మాజీ ఎమ్మెల్యే పై ఆగ్రహంతో ఉన్నారని వినికిడి. ఈ నేపథ్యంలో ఆయనకు తిరిగి సహకరిస్తారు అన్నది కూడా సందేహమే. ఈ పరిస్తితుల్లో రఘురామిరెడ్డి కంటే రామగోవిందరెడ్డి లేదా ఆయన తనయుడుని బరిలో దిగితే వైకాపా సులభంగా విజయఢంకా మోగిస్తుందని విశ్లేషకుల అంచనా .. అదే జరిగితే దాదాపు అర శతాబ్దం నియోజక వర్గంలో చక్రం తిప్పిన శెట్టిపల్లి కుటుంబంకి శరాఘాతం తగిలనట్లుంటుంది అనేది కాదనలేని నిజం . ఒకవేళ అధిష్టానం పెద్దాయన సేవలు వేరే రకంగా వినియోగించుకోవాలని చూసినా ప్రత్యక్ష రాజకీయాలకు రఘురాముడు దూరమయినట్లే.

# సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 1న జమ్మలమడుగు నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో.. ముఖ్యమంత్రి పర్యటనా ఏర్పాట్లపై సోమవారం మధ్యాహ్నం జమ్మలమడుగు మండలంలోని పలు ప్రాంతాలను రాష్ట్ర ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే సి.ఆదినారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ లతో కలిసి.. పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సందర్శించారు. ఏర్పాట్లలో భాగంగా.. హెలిప్యాడ్ ఏర్పాటు కోసం ముద్దనూరు రోడ్డులోని అంబవరం పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పక్కనున్న ఖాళీ ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలింలించారు. హెలిప్యాడ్ ఏర్పాటుకు అవసరమైన అన్ని రకాల భద్రతా తదితర అంశాలపై జిల్లా ఎస్పీ, రెవెన్యూ, ఇంజినీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ చర్చించారు. 1వ తేదీ జమ్మలమడుగు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొనే.. జమ్మలమడుగు మండలంలోని గూడెం చెరువు గ్రామాన్ని పరిశీలించి, అక్కడి అనుకూలతలు, సెక్యూరిటీ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గూడెం చెరువు గ్రామంలోని పెన్షనర్ల కుటుంబ సభ్యులతో మాట్లాడి.. వారి జీవన స్థితిగతులపై ఆరా తీశారు. ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాటు కోసం.. గూడెం చెరువు గ్రామంలో టిడ్కో కాలనీ ఎదురుగా ఉన్న ఖాళీ మైదానాన్ని పరిశీలించిన అనంతరం.. అక్కడి అనుకూలతలు, సెక్యూరిటీ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ చర్చించారు.

అనంతరం గండికోట పర్యాటక క్షేత్రం వద్ద హెలిప్యాడ్ స్థలాన్ని, గండికోట గార్జ్, వ్యూ పాయింట్, కోట పరిసరాలను, టూరిస్ట్ గ్లాంప్ ను స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు సాయిశ్రీ, చంద్రమోహన్, చిన్నయ్య, తహసీల్దార్ శ్రీనివాసులు రెడ్డి, స్థానిక యువ నాయకులు భూపేష్ రెడ్డి, డిఎస్పీలు, ఏపీఎస్పీడిసిఎల్, ఆర్డబ్ల్యూఎస్, పీఆర్, ఎస్ఎస్ఏ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదినారాయణ రెడ్డిని కలిసిన మాట వాస్తవమే

**వాస్తవాలు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా**

**లేనిపోని అబండాలు వేసి విలువలు లేని రాజకీయం చేయడం మంచి పద్ధతి కాదు**

**హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబాషా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే మంచిది**

**మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్**



**పులివెందుల,మేజర్‌న్యూస్ :** ముద్దనూరు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆదినారాయణ రెడ్డిని కలిసిన మాట వాస్తవమేనని మున్సిపల్ చైర్మన్ వరప్ర సాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో సోమవారం మాట్లాడుతూ నేను గతంలో వడ్డెర సంఘ చైర్మన్‌గా ఉన్నానని, వడ్డెర్లకు లోన్లు ఇప్పిస్తా నని టిడిపి నాయకుడు మల్లికార్జున్ రెడ్డి చెప్తే ఆదినారాయణ రెడ్డిని కలిశానని, కేవలం వడ్డెర కులస్తుల కోసమే ఆదినారాయణ రెడ్డి కలిసి అడగడం జరిగింద న్నారు. కానీ నన్ను అక్కడ ఆదినారాయణ రెడ్డి పార్టీలో చేరాలని అడిగిన మాట కూడా వాస్తవమే అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా వైయస్ కుటుంబాన్ని నమ్ము కొని ఉన్నానని పార్టీ మారే ప్రసక్తి లేదని చెప్పడం జరిగిందన్నారు. హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబాషా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో నేను డబ్బులు తీసుకున్నట్లు నువ్వు నిరూపిస్తే నేను దేనికైనా సిద్ధమ న్నారు. లేనిపోని అబండాలు వేసి విలువలు లేని రాజకీయం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. మా బంధువులకు ఆరోగ్యం బాగాలేదని డబ్బులు అడిగినట్లు నువ్వు అన్నావు ఎక్కడ అడిగాను ఎవరిని అడిగానో నిరూపించాలన్నారు. దీన్ని కూడా ఎక్కడికైనా వచ్చేందుకు నేను సిద్ధమన్నారు. నన్ను ఎన్నో ప్రలాభాలకు టిడిపి నాయకులు గురిచేసిన కూడా నేను లొంగకుండా వైయస్ వివేకానంద రెడ్డికి ఓటు వేశానన్నారు. నేను బీటెక్ రవికి ఓటు వేసినట్టు నిరూపిస్తే నేను దేనికైనా సిద్ధమన్నారు. రెండు కోట్లు డబ్బు, 20 కోట్లు వర్కులు, డైరెక్టర్ పదవి, గన్మెన్ ఇస్తానని ప్రలోభాలకు గురిచేసిన నేను ఒప్పుకోలేదన్నారు. నామీద మీరు ఎంత బురద చదివినా కూడా, ఎన్ని కేసులు పెట్టినా కూడా పార్టీ వదిలే పరిస్థితి లేదన్నారు. నా జీవితంలో వైయస్ అవినాష్ రెడ్డిని చెడ్డగా మాట్లాడినట్టు నిరూపిస్తే పార్టీకి రాజీనామా చేస్తా అన్నారు. టిడిపి నాయకులు వైకాపాలకు వస్తామని కోవట్లను పంపించడం జరిగిందన్నారు. టైం వచ్చినప్పుడు వారి పేర్లను కూడా బయట పెట్టడం జరుగుతుందన్నారు.

# పెండ్లిమర్రి వైసిపి ఎంపీటీసీ ఆదిమూలం కృష్ణయ్య మృతి



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** పెండ్లిమర్రి మండలం యాదవ పురం గ్రామానికి చెందిన వైసిపి ఎంపీటీసీ ఆదిమూలం కృష్ణయ్య (78) సోమవారం ఉదయం మృతి చెందారు.. ఉదయం ఎనిమిది గంటల సమయంలో ఛాతీ లో నొప్పిగా ఉండడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు.. పరిశీలించిన వైద్యులు ఆయన మృతి చెందినట్లు తెలిపారు... ఆయన వైసీపీ తరపున ఎం.పీ.టీ.సీ. గా ఏకగ్రీవంగా ఎన్నికవ్వటం విశేషం.

## వికలాంగులు వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ సరుకులు



కలసపాడు, మేజర్‌న్యూస్ : కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి రేషన్ డీలర్ పరిధిలో వికలాంగులకు వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం వృద్ధులకు వికలాంగులకు వారి ఇంటి వద్దనే రేషన్ పంపిణీ చేయడం జరుగుతుంది డీలర్లు మా సొంత ఖర్చుతోనే వికలాంగులు వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ పంపిని చేయడం జరుగుతుందని అన్నారు మా సొంత ఖర్చులతోనే వారి ఇండ్లకు దగ్గరికి వెళ్లి రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందని వారన్నారు మండలంలో ప్రతి డీలర్కు 100 రేషన్ కార్డుల పైన వృద్ధులకు వికలాంగులకు ఇండ్లకు ఇవ్వడం జరుగుతుందన్నారు ప్రభుత్వం డీలర్లకు మాకు అయ్యే ఖర్చులు. ప్రభుత్వం మంజూరు చేయాలని వారు అన్నారు దీని పై పలువురు ఇది మంచి పని చేశారని అభిప్రాయపడుతున్నారు.

## కార్పొరేషన్ అధికారులు, ట్రాఫిక్ పోలీసు అధికారులకు కృతజ్ఞతలు

**పాలెం పాపయ్య వీధి వ్యాపారులు ,స్థానికులు**



**కడప టౌన్ , మేజర్ న్యూస్:** కడప నగరంలోని పాలెం పాపయ్య వీధిలో ఉన్న ట్రాఫిక్ సమస్యల పట్ల కలెక్టర్ కు గ్రీవెన్స్ లో అక్కడ ఉన్న వ్యాపారస్తులు, ప్రజలు వినతి పత్రం ఇవ్వడంతో కార్పొరేషన్ అధికారులు, ట్రాఫిక్ పోలీస్ అధికారులు స్పందించి ఆ వీధిలో కొలతలు వేసి 45 అడుగులు ఉన్న రోడ్డును 15 అడుగులకు, సబ్ రోడ్డును 25 అడుగుల నుండి 12 అడుగులకు కుదించి ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగిగిస్తున్నారని, కొన్ని షాపులకు భారీ వాహనాల్లో లోడింగ్, అన్ లోడింగ్ జరుపుతూ వచ్చి పోయే బాటసారులకు ఇబ్బంది కలిగిస్తున్నారని, ఈ వీధిలో అంబులెన్స్ లుకూడా తిరుగుతూ ఉంటాయని తెలుసుకొని, పాలెం పాపయ్య వీధిలో ఉన్న ట్రాఫిక్ ను క్లియరెన్స్ చేసి అక్కడున్న సమస్యలు తీర్చేందుకు మార్కింగ్ ఇచ్చారు. ట్రాఫిక్ నియంత్రణ కు పూనుకున్నారు, ఇందుకుగాను పాలెం పాప య్య వీధి వ్యాపారస్తులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. వాహనదారులకు ప్రయాణికులకు ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉన్నదని రోడ్డుకు ముందుకు వచ్చిన షాపులను అధికారులు తొలగించి రోడ్డు విస్తరణ చేయాలని అలాగే షాపు వారు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాబు సాహెబ్, సలాం, అమర్, ఖాదర్ భాష, రమణయ్య, కిట్టు, గౌస్, రాజ, నాగభూషణం రెడ్డి, రమేష్, పాలెం పాపయ్య వీధి షాప్ యజమానులు ప్రజలు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ - మోసం గ్యారంటీ



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం కలసపాడు మండలం బ్రాహ్మణపల్లి లో ఎమ్మెల్యే సుధా మరియు ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ నాయకులతో కలిసిఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు.మండల వైఎస్ఆర్సిపి నాయకులు సగిలి సుదర్శన్, అంకన గురివిరెడ్డి, సుధా రామకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు అన్నారెడ్డి భాస్కర్ రెడ్డి, మహానంది పల్లె మాజీ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి, దిగువపల్లె సింగరయ్య, తంబళ్లపల్లె అంకిరెడ్డి, ఎస్సీ సెల్ పగిడి తామస్, బిసి సెల్ సురేష్ తదితరులు మరియు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో 5వ తరగతి మిగిలిన సీట్ల కొరకు లాటరీ డ్రా

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** కడప, అన్నమయ్య జిల్లాలలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2025 ు 26 విద్యాసంవత్సరానికి సంబంధించి 5వ తరగతి లో మిగిలిన సీట్లను లాటరీ పద్ధతిలో నింపుతున్నట్లు జిల్లా సమన్వయాదికారి ఎ. ఉదయశ్రీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ లాటరీ డ్రా కార్యక్రమం కడప జిల్లాలోని అంబేద్కర్ గురుకులాల కొరకు జులై 31న కమలాపురం లోని స్థానిక డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఉదయం 10 గంటల నుండి 1 గంటల వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవలెనని, మధ్యాహ్నం 2 గంటల నుండి లాటరి ద్వారా సీట్లు కేటాయించబడునని వివరించారు. అదేవిదంగా అన్నమయ్య జిల్లాల కొరకు ఆగష్టు 1 తేదీన రాయచోటిలోని స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఉదయం 10 గంటల నుండి 1 గంటల వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మధ్యాహ్నం 2.00 గంటల నుండి లాటరి ద్వార సీట్లు కేటాయించబడునని వివరించారు. మరిన్ని వివరాల కొరకు కడప %ు% అన్నమయ్య జిల్లాలలోని స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలను సంప్రదించాలని సూచించారు. ప్రవేశ పరీక్ష రాయనివారు కూడా అర్హులని తెలిపారు.

## ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలను ప్రభుత్వాధికారులు తొలగించకూడదా



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలను ప్రభుత్వాధికారులు తొలగించకూడదా అని టిడిపి నాయకులు తాటి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక ప్రెస్ క్లబ్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కెసి కెనాల్ పరివాహక స్థలంలో, పబ్లిక్ రోడ్డు నందు డాబాలు వేయడం వలన, ప్రభుత్వ అధికారులు ఆ స్థలాన్ని తొలగించారని, ఈ విషయంలో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. అదేవిధంగా తాను ఇడమడక వ్యాస్తవ్యుడిని కాదని అనడం అవివేకమని, తమ కుటుంబ సభ్యులు ఇప్పటికీ సర్పంచ్‌గా వున్నారని, తన తండ్రి స్కూల్‌కు కూడా స్థలం ఇచ్చారని వివరించారు.

## సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాలు తగ్గించవచ్చు

**పట్టణ ఇన్‌స్పెక్టర్ కె. రమణారెడ్డి**



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని మైదుకూరు అర్బన్ ఇన్‌స్పెక్టర్ కె. రమణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని జి.వి సత్రం గ్రామంలో సోమవారం సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు, రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామంలోని ప్రధాన రహదారులు, బస్టాండ్, చౌరస్తాలో ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ పెద్దలు, దాతలు సహకరించాలని సూచించారు. అలాగే దేనికైన ప్రజల సహకారం అవసరం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ముస్సిపల్ ఇంజనీర్ గా కిరణ్ కుమార్



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల ముస్సిపల్ ఇంజనీరు గా జి.కిరణ్ కుమార్ సోమవపులివెందులు చేపట్టినట్లు ముస్సిపల్ కమిషనర్ రాముడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా కిరణ్ కుమార్ ముస్సిపల్ కమిషనర్ కు పూల బుక్కే అందించారు అనంతరం కిరణ్ కుమార్ మాట్లాడుతూ ముస్సిపాలిటీ పరిధిలో ఇంజనీర్ విభాగంలో ఉన్నటువంటి పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు అధికారులకు ప్రజలకు త్వరితగతిన పూర్తి చేసే విధంగా ముస్సిపాలిటీ అభివృద్ధికి సహకారాన్ని అందిస్తూ తోడ్పాటును అందిస్తామనిఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిట్ట మల్లేశ్వరునికి ప్రత్యేక పూజలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీ మిట్టమల్లేశ్వర స్వామి ఆలయంలో పరమశివునికి శ్రావణమాసం నాగ పంచమి పురస్కరించుకొని ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారు జామున నుండి స్వామివారికి ప్రధాన అర్చకులు రుద్ర శివ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం భస్మాభిషేకం సహస్రనామ అష్టోత్తర శతనామావళి, లింగాష్టకం, తదితర పూజా కార్యక్రమాల అనంతరం పరమశివుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సూద్ధిక రెడ్డి నిర్వహకులు మాట్లాడుతూ శ్రావణమాసం నాగ పంచమి పురస్కరించుకొని ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి మొక్కలు చెల్లించుకోవడం జరుగుతో ందన్నారు అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు.

# మైనార్టీ సంక్షేమ ప్రధాన కార్యదర్శిని మర్యాదపూర్వకంగా కలిసిన దూదేకులు

### ఆంధ్రప్రదేశ్ నూర్ భాషా దూదేకుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఓ రసూల్



**పులివెందుల మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మైనార్టీ సంక్షేమము ముఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చిత్తూరి.ఐఏఎస్ ను సోమవారం మాజీ ఆంధ్రప్రదేశ్ నూర్ భాష కార్పొరేషన్ చైర్మన్ , ఆంధ్రప్రదేశ్ నూర్ భాషా దూదేకుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఓ రసూల్ సోమవారం ఆయన కార్యాలయంలో కలిసి నూరు బాషా దూదేకుల కులస్తుల సమస్యల మీద వినత పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూదేకుల సమస్యలపై ఆయన సానుకూలంగా స్పందించి సమస్య లను పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. అంతకుముందుగా ఆయనను దూదేకుల సంఘ నాయకులు దుశ్యాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలోనూర్ భాషా సంఘ కృష్ణా జిల్లా అధ్యక్షులు చిన్న మస్తాన్, కనిగిరి నియోజకవర్గ అధ్యక్షులు బాజీ , ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు షేక్ బుడే, ఆర్లగడ్డ దస్తగిరి, బ్రహ్మయ్య, అనంతపురం రహీం శ్రీరాములు నూర్ భాషా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు .

# గాంధీనగర్లో డెంగ్యూ మాసోత్సవ కార్యక్రమం

## సబ్ - యూనిట్, ఆఫీసర్టి నరసింహా రెడ్డి

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** గాంధీనగర్లో డెంగ్యూ మాసోత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు సబ్ - యూనిట్, ఆఫీసర్టి. నరసింహా రెడ్డి తెలిపారు. సోమవారం సామాజిక ఆరోగ్య కేంద్రము, మరియూ, యు పి హెచ్ సి గాంధీనగర్ ల యందు,టి. నరసింహా రెడ్డి,సబ్ యూనిట్ ఆఫీసర్, ఈ నెల మనసు మమత జరుగుతున్న డెంగ్యూ మసోత్స వము కార్యక్రమంలో భాగంగా గురించి, దోమలు అభివృద్ధి అయ్యే ప్రాంతాల గురించి, వాటి నివారణ చర్యలుగురించి, దోమ కాటు వల్ల, కలుగు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ,చికున్ గునియా, మెదడు వాపు జ్వరం, పచ్చ జ్వరం, మొదలగు జ్వరాలు రాకుండా, ఉండాలంటే,ప్రజల అందరి భాగస్వామ్యం తో దోమలను అదుపు చేసి నప్పుడే దోమల ద్వారా వచ్చే వ్యాధులనునివారించ గలమని తెలియచేసారు, సామజిక ఆరోగ్యకేంద్రం బద్వేల్, సూపరింటెండెంట్, డాక్టర్ ఎం. సుబ్బారెడ్డి గారు ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ, ఎటువంటి జ్వరం వచ్చిన వెంటనే సమాజిక ఆరోగ్య కేంద్రం, బద్వేల్ వచ్చి గానీ మీ సమీప, ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వచ్చి రక్త పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ చేయించుకొని మందులు వాడాలని, అన్ని వసతులు మా దగ్గరే వున్నాయని, ఆర్ ఎం పి డాక్టర్స్ దగ్గరికి పోవద్దని, తెలియచేశారు,.ప్రతి శుక్రవారం, ఫ్రైడే, డ్రైడే, కార్యక్రమం ప్రతి కుటుంభం పాటిస్తే, దోమలను, అదుపు చేయవచ్చు అని తెలిపారు. ప్రతి ఒక్కరు దోమకాటుకు గురి కాకుండా దోమతెరలు వాడాలని, పరిసరాలు పరిశుభ్రత పాటించాలని,




ఎటువంటి జ్వరాలు వచ్చినా వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పోవాలని అన్ని రకాల మందులు మా దగ్గరే వున్నాయని అన్ని కూడ ఉచితమని ప్రజలకు తెలియ చేశారు,ఈ కార్యక్రమం లో గాంధీ నగర్, యు పి హెచ్ సి, వైద్యాధి కారి, చరత్ చంద్ర , సి హెచ్ సి, బద్వేల్ వైద్యాధి కారులు, భరత్, మిగతా అన్ని విభాగాల వైద్యులు, ఎ ఎన్ ఎం ఎస్, సి హెచ్ సి,, బద్వేల్, హెడ్ నర్స్, సోమి సుజయంతి,స్టాఫ్ నర్సస్, ఫార్మసీ ఆఫీసర్, నరసింహా రావు, ప్రజలు,పాల్గొన్నారు,.

# మాస్టర్ ప్లాన్ అమలుతో రూపురేఖలు మారనున్న యర్రగుంట్ల

### ఎర్రగుంట్ల పురపాలక సంఘ కమిషనర్ శేషఫణి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల పురపాలక సంఘ పరిధిలో మాస్టర్ ప్లాన్ ప్రణాళిక ఏర్పాటు పై సోమవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శేషాఫణి, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి రమణారెడ్డితో కలిసి మరోసారి సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా కమిషనర్ శేషఫణి మాట్లాడుతూ ఎర్రగుంట్ల పురపాలక సంఘం లో మాస్టర్ ప్లాన్ అమలు చేస్తే ఎర్రగుంట్ల రూపురేఖలు మారిపోతాయన్నారు.ఎర్రగుంట్ల పురపాలక సంఘం చుట్టూ బైపాస్ రోడ్లు, విశాలమైన రహదారులుతో పాటు వీధి లలో రోడ్లు తదితర మౌలిక వసతులన్నీ కల్పించ బడతాయన్నారు.ఈ మాస్టర్ ప్లాన్ వల్ల ఎర్రగుంట్ల ముఖచిత్రం మారిపో తుం దన్నారు. అభివృద్ధి లో భాగంగానే ఈ మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని అను కున్నట్లు తెలియజేశారు. ఈ మాస్టర్ ప్లాన్ ఇప్పటి నుంచి కాదని గత కొన్ని సంవత్సరాల నుంచి ఈ మాస్టర్ ప్లాన్ పై చర్చలు జరిగాయని అన్నారు.

# హరిత ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం




**కలసపాడు మేజర్‌న్యూస్ :** మండలంలోని పెండ్లి మరి కస్తూరి బాయ్ గాంధీ పాఠశాలలో హైదరాబాద్ కు చెందిన హరిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మై వాయిస్ కార్యక్రమం లో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ని విద్యార్థులకు పాఠశాల స్థాయి పోటీ ని నిర్వహించారు.కలసపాడు మండలం లో ని పెండ్లి మర్రి లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం నిర్వహించిన మై వాయిస్ ప్రోగ్రాం లో మండల విద్యాశాఖాధికారి మస్తాన్ వలీ చీఫ్ గెస్ట్ గా . తరగతి స్థాయిలో ఎంపికైన ఆరుగురిలో 10వ తరగతికి చెందిన సవిత, 9 వ తరగతి కి చెందిన గౌతమి ఎలోక్యూషన్ లో తమ ప్రతిభ ను కనబరిచి ఎంపిక కావడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖాధికారి మస్తాన్, పాఠశాల ఉపాధ్యాయులు సరోజ,ప్రభావతి, వాణి లు హరిత ఫౌండేషన్ నిర్వహిస్తున్న మై వాయిస్ ప్రోగ్రాం విద్యార్థులకు ఉపయోగకరమైనదని,హరిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఫణి రాజ్ కుమార్, మై వాయిస్ ప్రోగ్రాం డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, కలసపాడు, కాశినాయన మండలాల మై వాయిస్ కోఆర్డినేటర్ పరిమళ జ్యోతి,హరిత ఫౌండేషన్ బృందానికి హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బాయ్ గాంధీ సిబ్బంది బాలికలు పాల్గొన్నారు

# జీఓ 1214 రద్దు చేసి, సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి

### - పెండింగ్ నిధులు మంజూరు చేయాలి - జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు

**వేంపల్లె మేజర్‌న్యూస్ :** గత ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా జీఓ 1214 ని రద్దు చేసి, భవన నిర్మాణ కార్మిక సంఘం సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ హరినాథ్ రెడ్డిని కలిసి సంబంధిత వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం తమ సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసిందని, బోర్డుకు సంబంధించిన నిధులు దారి మళ్ళించి జీఓ 1214 ని ప్రవేశ పెట్టిందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు తీరని అన్యాయం చేసిందని మండిపడ్డారు. గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ బోర్డు పునరుద్ధరిస్తామని, ఇసుక ఉచితంగా సరఫరా చేస్తామన్నారు. అయితే కూటమి ప్రభుత్వం చెప్పిన విధంగా ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. అలాగే జీఓ 1214 రద్దు, పెండింగ్ క్లయిమ్స్



ల పరిష్కారం, సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేసి కార్మికులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చల్లా బాలాజీ, సభ్యులు నాగేశ్వరరావు, దస్తగిరి, శేఖర్, బాబు, బుజ్జి, లక్ష్మినారాయణ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు బకాయిలు వెంటనే చెల్లించాలి

## - ఏపిటిఎఫ్ రాష్ట్రఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు బకాయిలు వెంటనే చెల్లించాలిని ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.శ్యాంసుందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానిక ఎపిటిఎఫ్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 జనవరి నుంచి జులై 2025 వరకు నాలుగు విడతల కరువు భత్యం ప్రకటించాల్సి వుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మూడు విడతల కరువు భత్యం ఇప్పటికే ప్రకటించిందని, రాష్ట్రప్రభుత్వం కనీసం ఒక్క డిఎ కూడా ప్రకటించలేదన్నారు. 2023 జులై నుంచి 12వ పిఆర్సీ అమలులోకి రావాల్సివున్నప్పటికి అధికారం లోకి వచ్చి ఏడాది పూర్తయినా కనీసం 12వ పిఆర్సీ కమీషన్ ను కూడా నియమించలేదన్నారు. పిఆర్సీ కమీషన్ ను నియమించి వెంటనే 30% శాతం మధ్యంతర బృతిని ప్రకటించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్లకు రావాల్సిన 11వ పిఆర్సీ బకాయిలను, కరువుబత్యం బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. సిపియస్ ఉద్యోగులకు పెన్షనర్లకు కరువు భత్యం బకాయిలను నగదు రూపంలో చెల్లించాలన్నారు. రాష్ట్రప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు చెల్లించాల్సిన దాదాపు ఇరవై వేల కోట్ల రూపాయల బకాయిలను ఎప్పుడు ఏవిదంగా చెల్లిస్తారో స్పష్టం చేయాలన్నారు. సరెండరు లీవు బిల్లులు ట్రెజరీలకు సమర్పించి మూడు




సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు చెల్లించలేదన్నారు. పి4 లో భాగంగా ప్రధానోపాధ్యాయులను 5 కుటుంబాలను, ఉపాధ్యాయులను 2 కుటుంబాలను దత్తత తీసుకోవాలని విద్యాశాఖాధికారులు ఒత్తిడి చేయడం సరికాదని, ఈ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. టీచర్లను బోధనేతర కార్యక్రమాల నుంచి మినహాయించి బోధనకు మాత్రమే పరిమితం చేయాలన్నారు. టీచర్ల ఉమ్మడి సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో ఎపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ నాగరాజు, జిల్లా కౌన్సిలర్లు సుబ్బారెడ్డి, క్రిష్ణయ్య, అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

## - వృక్షశాస్త్ర అధ్యాపకుడు డా. శ్రీకాంత్ రెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకుడు డా. శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి డా. ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ పారిశ్రామిక, శాస్త్ర, సాంకేతిక విప్లవం ద్వారా అంతరించి పోతున్న సహజ వనరులను కాపా డాల్సిన ఆవశ్యకత ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.మల్లేశ్వరమ్మ, డా.నాగలక్ష్మిదేవి, ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

# దువ్వూరు మండలంలో ఘనంగా నాగుల చవితి ఉత్సవాలు

## - ఉదయం నుంచి భక్తులు పుట్టల దగ్గరికి వెళ్లి ముక్కుబడులు చెల్లించారు



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండలంలో నాగుల చవితి పర్వ దినాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.శ్రావణమాసంలో మొద టిగా వచ్చే పండుగ నాగుల చవితి పండుగ.ఈ పండుగను సుబ్ర హ్మణ్య స్వామి దేవాలయాల్లోనూ, నాగదేవతలు ఉన్నచోటను, పుట్ట లకు పూజలు చేయడం ఆనవాయితీ,చాలామంది మహిళలు నాగల చవితి రోజున పూర్తి ఉపవాసం ఉండడం నాగదేవతలకు ప్రసాదాన్ని సమర్పించి పూజలు చేసుకుంటారు.రోజంతా ఉపవాసం ఉండి మరుసటి రోజు ఉదయాన్నే నాగదేవతలకు పాలు పోసి ఉపవాసాన్ని విరమిస్తారు.దువ్వూరు మండలంలో అన్ని గ్రామాల్లో నాగల చవితి వేడుకలు సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసంలో ఈ పండుగ మహిళలు అత్యంత ఉత్సాహంగాను వైభవంగాను జరుపుకుంటారు. మహిళల కాకుండా పురుషులు కూడా ఈ నాగదేవతలకు పూజలు చేస్తే ఉత్తమ ఫలితాలు ఉం టాయని ప్రజల నానుడి, గ్రామాల్లో వెలసిన నాగదేవతల విగ్రహాల వద్ద, పొలాల్లో ఉన్న పుట్టల దగ్గర ప్రజలు అత్యంత వైభవంగా పూజల నిర్వహించారు.

# ప్రభుత్వం పై కొండంత ఆశ చేసింది మాత్రం గోరంత

## యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా

**చెన్నూరు మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వ తీరుకు నిరసనగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పోరాటాలు చేసిన ఫలితంగా నూతన ప్రభుత్వం ఏర్పాటుకు అవడంలో ఉద్యోగులు,ఉపాధ్యాయులు, కార్మికులు,పెన్షనర్లు పెద్ద ఎత్తున సహకరించారని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య యుటిఎఫ్ )రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా,మండల అధ్యక్షుడు నాగిరెడ్డి,మాజీ రాష్ట్ర కౌన్సిలర్ కే గంగన్న,నాయకులు శివప్రసాద్, వసంత ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్యారంగా ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు సకాలంలో పరిష్కారం అవుతాయని ప్రభుత్వం పై కొండంత ఆశ పెట్టుకున్నా ఉద్యోగులకు ఉపాధ్యాయులకు గోరంత సాయం మాత్రమే లభిస్తున్న దన్నారు. గత ప్రభుత్వం పిఆర్సి బకాయిలు డిఏ బకాయిలు ఈఎల్ ఎన్కా ష్మెంట్ 2022 నుంచి పెండింగులో ఉన్నాయని వాటిని చెల్లించటంలో ఈ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదన్నారు.ఎపిజిఎల్ఐ పిఎఫ్ లాంటి ఆర్థిక బకాయిల చెల్లింపులు కొంత మెరుగ్గా ఉన్నప్పటికీ గత ఒక ప్రభుత్వం వేసిన పిఆర్సి కమిటీ చైర్మన్ రాజీనామా చేయడంతో పిఆర్సి కమిటీ రద్దయిపోయిందని ఈ ప్రభుత్వం పిఆర్సి కమిటీ వేయకపోవడం ఐఆర్ ప్రకటించకపోవడం తగదన్నారు.అలాగే ఉపాధ్యాయులకు కమిటేషన్ గ్రాచ్యూటీ తదితర ఆర్థిక బకాయిలన్నింటినీ వెంటనే చెల్లించాలని వారు కోరారు.ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నూతన పిఆర్సి కమిటీ వేస్తుందని సకాలంలో ఐఆర్ 29% ప్రకటిస్తుందని పెండింగ్ డిఏలు చెల్లిస్తుందని రిటైర్మెంట్ అయిన ఉద్యోగులు ఉపాధ్యాయులకు కమిటేషన్ గ్రాచ్యూటీ సకాలంలో చెల్లిస్తుందని ఎన్నో కలలు కన్నా ఉద్యోగులు ఉపాధ్యాయులకు పెన్షనర్లకు తీవ్ర నిరాశ మిగిలిందన్నారు.ఇప్పటికైనా విద్యాశాఖ మంత్రి, ముఖ్యమంత్రి స్పందించి ఉద్యోగులకు ఉపాధ్యాయులకు పెండింగ్ ఉన్న దాదాపు 25వేల కోట్ల రూపాయలు ఆర్థిక బకాయిలన్నీ చెల్లించాలని అలాగే ఐఆర్ 29% ప్రకటించాలని పిఆర్సి కమిటీ నియమించాలని వారు కోరారు.

# అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

## - తహసిల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి - ఎంపీడీవో రామకృష్ణ



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించే అర్జీలను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని తహసిల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి, మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ లు మండల అధికారులను ఆదేశించారు. సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహసిల్దార్ సంజీవరెడ్డి, మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలకు అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ జరిపి వారికి న్యాయం చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు వివిధ రకాల అర్జీలు అందించారు .వీటిని వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాలని మండల అధికారులకు సూచించారు. అలాగే జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ లో మండల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయ తీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, ఉపాధి హామీ ఎపిఓ లక్ష్మీనారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వరలక్ష్మి, కళావతి, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# భూమి లేని ప్రతి నిరుపేద కుటుంబానికి భూ పంపిణీ చేపట్టాలి

## ప్రజా సంఘాల డిమాండ్

**బద్వేల్ ( కాశినాయన )మేజర్‌న్యూస్ :** కాశి నాయన మండలం నాయిని పల్లె గ్రామ పొలం సర్వే నెంబరు 217 మొదలైన సర్వే నెంబర్లలో వందల ఎకరాల ప్రభుత్వ భూమిని భూకబ్జాదారులు ఆక్రమించడంతో ప్రభుత్వ అధికారులు ఆ భూమిని స్వాధీనం చేసుకున్నారు.. స్వాధీనం చేసుకున్న భూమిని భూమిలేని నిరుపేదలకు కుటుంబానికి రెండు ఎకరాల చొప్పున భూ పంపిణీ చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్,కె.వి.పి ఎస్.జిల్లా కార్యదర్శి జకరయ్య, సిపిఎం మండల కార్యదర్శి పోలయ్య డిమాండ్ చేశారు.. సోమవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట సావిశెట్టిపల్లె ఆకుల నారాయణ పల్లె నాయన పల్లె వరికుంట్ల గ్రామాల ప్రజలతో ప్రతి కుటుంబానికి భూ పంపిణీ చేయాలని ధర్నా చేపట్టారు.. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ రవిశంకర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అమర్నాథ్ రెడ్డికి అర్జీతోపాటు భూమి లేని పేదలు అప్లికేషన్ అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో పేదలు సాగు చేసుకుంటున్న ఈ భూమిని కొందరు భూకబ్జాదారులు వారిని భయభ్రాంతులకు గురిచేసి అక్రమంగా ఆక్రమణకు గురిచేశారని ఆరోపించారు. ప్రస్తుత ప్రభుత్వం భూ కబ్జాదారులపై చర్యలు తీసుకొని ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవడం మంచిదేనని



అయితే ఈ భూమిని పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.. ఈ భూమిని ప్రజలకు పంపిణీ చేయకుండా అటవీ శాఖకు అప్పగిస్తే ఊరుకోమని హెచ్చరించారు.. అటవీ శాఖకు ఇవ్వాలంటే కొండలు తిప్పలు ఇవ్వాలని సాగుకు పనికొచ్చే భూమిని ఇవ్వడం సరైన పద్ధతి కాదన్నారు.. జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేసి ఆ భూమిని రిజర్వ్ ఫారెస్ట్ లోకి చేర్చకుండా పేదలకు పంపిణీ చేయాలని వారు కోరారు.. పది రోజుల్లో ఈ విషయంపై సరైన నిర్ణయం తీసుకోకపోతే తాసిల్దార్ కార్యాలయం ఎదుటనే ఆమరణ నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు

## - పెద్దసంఖ్యలో పాల్గొన్న భక్తులు



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో నాగుల చవితి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఆలయ అర్చకుడు శేషగిరిరావు అన్నారు. సోమవారం తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, భక్తి శ్రద్ధలతో పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొంతమంది భక్తులు వ్రతం తీసుకుని ఉపవాసంతో పూజలు నిర్వహించారు. అలాగే కొందరు భక్తులు నాగ దేవ తలకు పంచామృతాభిషేకం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాం టి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశారు. నాగుల చవితి సందర్భంగా ప్రత్యేక పూజల ద్వారా తమ కుటుంబంలో శాంతి, ఐశ్వర్యం నెలకొంటుందని భక్తులు విశ్వాన్ని వ్యక్తం చేశారు. అలాగే భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించండి

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అదనపు ఎస్పీ ప్రకాష్ బాబు ఆధ్వ ర్యంలో సోమవారం నిర్వహించారు, మొత్తం 137 మంది అర్జీలు అంద జేశారు, అదనపు ఎస్పీ వారితో నేరుగా మాట్లాడారు, సకాలంలో వాటిని పరి ష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు,ఈ కార్యక్రమంలో డి.టి.సి డీఎస్పీ అబ్దుల్‌కరీం,మహిళాపి.ఎస్ డి.ఎస్పీ బాలస్వామిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## చెన్నంపల్లి ఎంపీపీ మోడల్ పాఠశాలను త్వరలోనే నిర్మించేందుకు కృషి చేస్తా

### మండల విద్యాశాఖ అధికారి చెన్నయ్య



**బద్వేల్ రూరల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ మండల పరిధిలోనిచెన్నంపల్లి ఎంపీపీ మోడల్ పాఠశాలను సమస్యను తక్షణమేఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి కృషి నూతన పాఠశాల భవనాలను నిర్మించే ందుకు కృషిచేస్తా అని బద్వేల్ మండల విద్యాశాఖ అధికారి చెన్నయ్య తెలిపారు సోమవారం తనిఖీలో భాగంగాచెన్నంపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆ కీస్మికంగాతనిఖీ చేశారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన రికార్డులు, పాఠశాలలో విద్యార్థుల హాజరు, మరియు పాఠశాల జరుగుచున్న ఇంటిని పరిశీలించారు. పాఠశాలలో 65 మంది విద్యార్థుల నమోదుకు 57 మంది విద్యార్థుల హాజరై ఉన్నట్లు గుర్తించారు. ప్రస్తుతం పాఠశాల నడుపుతున్న బాడుగ ఇంటిని పరిశీలించి నూతనంగా పాఠశాల భవనాలను నిర్మించవలసిన ఆవశ్యకతను జిల్లా విద్యాశాఖ అధికారి ష%శీ%షుద్దీన్ గారికి చరవాణి ద్వారా తెలియజేశారు, రెవిన్యూ శాఖ వారు పాఠశాల నిర్మిం చుటకు 50 సెంట్ల స్థలము కేటాయించి ఉన్నట్లు తెలియజేశారు. ప్రధానోపా ధ్యాయులు షామీర్ హుస్సేన్ పాఠశాల భవనాలు త్వరగా నిర్మించినట్లయితే విద్యార్థుల నమోదు పెరుగుతుందని ఆ మేరకు గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారని విద్యాశాఖ అధికారికి తెలియపరిచారు, రానున్నది వర్షాకాలం కాబట్టి వర్షాలు వస్తేపాఠశాల ఉరుస్తున్నదని పాఠశాల ఇంటి పైకప్పు పాక్షి కంగా శిథిలావస్థలో ఉన్నదని నిజమైన ప్రమాదం వాటిల్లవచ్చని భవనం పై భాగం చూపించారు, కాగా పాఠశాలలో నలుగురు ఉపాధ్యాయులకు గాను ముగ్గురు సహ ఉపాధ్యాయులు ఒక ప్రధానోపాధ్యాయుడు హాజరైనారు నూతన పాఠశాల భవనాలు సత్వరమే నిర్మించుటకు తన వంతు కృషి చేస్తా నని ఎంఈఓ చెన్నయ్య చెప్పారు. ప్రధానోపాధ్యాయులు షామీర్ హుస్సేన్, సహో పాధ్యాయులు నాగ పార్వతి,శారదా దేవి,లక్ష్మీ నరసయ్య ఉన్నారు

## ఘనంగా నాగుల చవితి

### నాగదేవతకు పాలు, పిండివంటలు సమర్పించిన మహిళలు





**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** శ్రావణ మాస చవితి నాగుల చవితి పర్వదినాన్ని సోమ వారం ప్రొద్దు టూరు పట్టణంలో నిర్వహి ంచారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు వారి సమీపంలోని పుట్టలో పాలు పోసి, నాగదేవతను పూజించారు. స్త్రీలు నాగుల చవితి సందర్భంగా విధిగా ఉపవాస దీక్ష ఆచరించారు. ఈ సందర్భంగా నువ్వుల లడ్డు, చలిమిడి, చిమ్మిలి, అరటిపళ్ళు, తాటి బుర్రగు ంజు, తేగలు వంటివి నైవేద్యంగా సమర్పించి పుట్టల దగ్గర దీపాలు వెలిగించి, పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున క్యూ లైన్లలో మహిళలు వేచి వుండాల్సి వచ్చింది.

## ఇంచార్జి ఎంపిడిఓగా గంగాదేవి బాధ్యతలు స్వీకరణ



**చెన్నూరు మేజర్‌న్యూస్ :** చెన్నూరు మండల ఇంచార్జి ఎంపిడిఓగా పి.గంగాదేవి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ ఎంపిడిఓగా విధులు నిర్వహిస్తున్న బి.కిరణ్ మోహన్ రావు శిక్షణ నిమిత్తం 30 రోజుల పాటు శ్రీ కాళహస్తికి వెళ్లడంతో జిల్లా పరిషత్ సిఈఓ ఉత్తర్వులు మేరకు చెన్నూరు మండల పరిషత్ కార్యాలయంలో పరిపాలన అధికారిగా పనిచేస్తున్న పి.గంగాదేవికి ఇంచార్జి ఎంపిడిఓగా నియమించడంతో బాధ్యతలు స్వీకరించారు.

## కమలాపురం ఏపీ ఎన్జీజి వో ఎన్నికలు ఏకగ్రీవంలి అధ్యక్షునిగా రత్నం

### కార్యదర్శిగా వెంకట సుబ్బయ్య

**కడప సిటీ మేజర్‌న్యూస్ :** కమలాపురం తాలూకా యూనిట్ ఎన్నికలకు. ఎన్నికల అధికారి గా నరేంద్ర సహాయ ఎన్నికల అధికారి పోల్ రెడ్డి పరిశీలకులుగా డి.రవి కుమార్ గా జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు నియమించారు, సోమవారం కడప ఏపీ ఎన్జీజి వో కార్యాలయం నందు కమలాపురం తాలూకా యూనిట్ ఎన్నికలు నిర్వహించారు.ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధిలు గా జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్ విచ్చేసారు, ఎన్నికల అధికారి నరేంద్ర మాట్లాడుతూ కమలాపురం యూనిట్ తరపున మొత్తము 12 మంది కార్యవర్గ సభ్యులు నామినేషన్ వేయవలసి ఉండగా 12 మంది సభ్యులు మాత్రమే నామినేషన్ వేయడంతో ఎన్నికల అధికారి 12 స్థానాలకు ఒక్కొక్క రావడం తో పోటీ లేకుండా అందరూ ఏకగ్రేవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు ప్రెసిడెంట్ కే వెంకట రత్నం, సహా అధ్యక్షులు రెడ్డి శ్రేనివాసులు ఉపాధ్యక్షులు 1.ఇ వెంకటేశ్వర్లు 2 బి కొండారెడ్డ 3 సి వసంత (ఉమెన్) 4.కె పవన్ కుమార్ కార్యదర్శి వి.వెంకట సుబ్బయ్య జాయింట్ సెక్రటరీస్ 1వి సాదిక్ షేరిఫ్ 2కె. నాగ మునిరెడ్డి 3పి ముని కృష్ణయ్య 4.కె. రెడ్డి తులసి (ఉమెన్) కోశాధికారి కె.లక్ష్మయ్య ఎన్నిక అయినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు



ఈ కార్యవర్గము మూడు సంవత్సరములు కొనసాగుతుందని తెలిపారు ముఖ్య అతిథులు జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి రవికుమార్ గారు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియ జేశారు. జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు మాట్లాడుతూ పెండింగ్ డిఏలు పిఆర్సి సరెండర్ బిల్లులు మెడికల్ డిపార్ట్మెంట్ ఎఫ్ టి ఏ బిల్లులు రాష్ట్ర అధ్యక్షులు ఏ విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డి వి రమణ త్వరలో ప్రభుత్వం తో మాట్లాడి పరిష్కరిస్త రని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు టి శ్రీనివాసులు, బాల పుల్లయ్య సీటీ అధ్యక్షులు చిన్నయ్య, పద్మనాభం, యన్ జి జి వో నాయకులు నాగలక్ష్మిరెడ్డి, సిద్దయ్య పాల్గొన్నారు

## స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు హర్షణీయం

### – ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** జెఎస్డబ్ల్యూ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టడం హర్షణీయమని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలే కరులతో మాట్లాడుతూ విభజన చట్ట ప్రకారం సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ జిల్లాలో ఏర్పాటు కావాలని, పదేళ్లు దాటిన అతిగతి లేదన్నారు. మోడీ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు కృషి రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అలాగే గత కొంత కాలంగా ఏనుగుల దాడి ఎక్కువైనట్లు తెలిపారు. వీటి బారి నుంచి ప్రజలను, రైతులను కాపా డాలని కోరారు. కర్ణాటక రాష్ట్రం నుంచి డీసిఎం పవన్ కళ్యాణ్ తెచ్చిన కుంకీ ఏనుగులు ఏమయ్యాయో? అని తులసిరెడ్డి ప్రశ్నించారు. అంతే కాకుండా అస్తవ్యస్త విద్యా విధానాల వల్ల అనేక ప్రభుత్వ పాఠశాలలు విధ్యా ర్థులు లేక మూత బడుతున్నాయని, జిల్లాలోనే 27 ప్రభుత్వ ప్రాథమిక పాఠ శాలలు మూతపడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు మూత పడకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

### – మానవత ఛైర్మన్ బి. చక్రపాణిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని, మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం అని మానవత ఛైర్మన్ బి. చక్రపాణిరెడ్డి అన్నారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, ఓబులేసు స్వామి ఆలయ కమిటీ సభ్యులు, శ్రీచైతన్య పాఠశాల విధ్యార్థులు కలిసి 500 మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించి, ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు, వర్షాలు విస్తా రంగా కురిసేందుకు చెట్లు ఎంతగానో ఉపయోగ పడుతాయన్నారు. మొక్కలు భవిష్యత్తు తరాలకు ఆక్సిజన్ అందిస్తాయని తెలిపారు. ప్రకృతి పరి రక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మానవత మాజీ అధ్యక్షుడు శ్రావణ్, ఆలయ కమిటీ సభ్యులు బండ్రెడ్డి శంకర్ రెడ్డి, బండ్రెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఎర్రంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి సాధ్యం

### నాబార్డ్ ఏజిఎం విజయ విహారి





**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** మహిళలు ఆర్థికంగా స్వయం సంభరంగా మారి, తమ జీవితాన్ని స్వతంత్రంగా నడిపించుకుంటే తమకు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ముఖ్యఅతిథిగా విచ్చేసిన నాబార్డ్ ఏజీఎం బీమవరపు విజయ విహారి అన్నారు. స్థానిక బాలాజీ నగర్ లోని యూత్ హాస్టల్ నందు వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుపని శిక్షణ శిబిరాన్ని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళలకు స్వయం ఉపాధిని కల్పించాలని సంకల్పించిన వికసిత ఫౌండేషన్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మరో అతిథిగా విచ్చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓబులేసు మాట్లా డుతూ మహిళలు ఎవరిపైన ఆధారపడకుండా స్వయం ఉపాధి మార్గంలో ముందుకు సాగేందుకు ఈ శిక్షణ ఉపయుక్తంగా నిలు స్తుంద న్నారు. కార్యక్రమ నిర్వాహకులు వికసిత ఫౌండేషన్ చైర్మన్ శూలం లక్ష్మీదేవి మాట్లాడుతూ మహిళలు తమ కాళ్ళ మీద తాము నిల బడడం వల్ల మహిళా సాధికారత ముందుకెళ్తుందని ఈ విధంగా మహి ళలు తాము నైపుణ్యంతో విద్యను అభ్యసించడం ద్వారా మెరుగైన సమా జాన్ని తీర్చిదిద్దుతారన్నారు. ఈ కార్యక్రమంలో కుట్టు శిక్షణ ఉపాధ్యా యురాలు మౌనిక, జేబీఎస్ ప్రిజర్వేషన్ అధ్యక్షుడు అశోక్, వికసిత ఫౌం డేషన్ సభ్యులు సుబ్బయ్య, రేవంత్, మల్లికార్జున, ఆనంద్, మహిళలు పాల్గొన్నారు

## ఆగస్టు 3న నీట్ పీజీ ఎంట్రన్స్

**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** దేశవ్యాప్తంగా ఆగస్టు 3న నీట్-పీజీ పరీక్ష నిర్వహించేందుకు నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (ఎన్‌బీఈఎంఎస్) ఏర్పాట్లు చేస్తోంది. ఉదయం 9 నుంచి 12:30 వరకు ఒకే షిఫ్టులో పరీక్ష ఉంటుంది. విద్యార్థులు 45 నిమిషాల ముందే సెంటర్లకు చేరుకోవాల్సి ఉంది. జులై 31 నుంచి అడ్మిట్ కార్డులు అందుబాటులో ఉంటాయి. ఫలితాలు సెప్టెంబర్ 3న విడుదల కానున్నాయి.

## తప్పిపోయిన యువతి ఆచూకీ లభ్యం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని ముదిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన షేక్ మస్తాన్ బీబీ 30 సం భర్త అస్సాన్వలి ఈనెల 21వ తేదీన ఇంటి దగ్గర నుంచి వెళ్ళిపోయింది వెళ్లి హైదరాబాదులో వాళ్ళ బంధువుల ఇంట్లో ఉండి అక్కడ పనికి పోతూ ఉండేది అక్కడ ఉండేది కలసపాడు ఎస్సై తిమోతికి చరవాణి ద్వారా తెలుసుకొని వారి సిబ్బంది అక్కడికి వెళ్లి ఆమెను తీసుకొని వచ్చి వాళ్ళ తల్లిదండ్రులకు అప్పచెప్పారు.

# వాస్తవాలు మేము మాట్లాడితే వైయస్ కుటుంబీకులే తరిమేస్తారు

- మున్సిపల్ చైర్మన్ వర ప్రసాద్ వైసీపీ కోవర్ట్
- విలువలతో కూడిన రాజకీయం చేయండి ప్రజాదారణ లభిస్తుంది
- బీటెక్ రవి గురించి అడ్డగోలుగా అవాస్తవాలు మాట్లాడితే సహించేది లేదు
- టిడిపి హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా



**పులివెందుల మేజర్‌న్యూస్ :** వాస్తవాలు మేము మాట్లాడితే వైయస్ కుటుంబీకులే వారి ఇంటి గేటు వద్ద నుండే వరప్రసాద్ ను తరిమేస్తారని, మున్సిపల్ వైస్ చైర్మన్ వర ప్రసాద్ వైసీపీ కోవర్ట్ అని,విలువలతో కూడిన రాజకీయం చేయండి ప్రజాదారణ లభిస్తుంది, బీటెక్ రవి గురించి అడ్డగోలుగా అవాస్తవాలు మాట్లాడితే సహించేది లేదు అని,టిడిపి హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా పులివెందుల టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముద్దనూరు ఆర్ అండ్ బి లో జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ కలిసి జగన్ దగ్గరకు వెళ్ళి లబ్ధి పొందినాడు దీనికి మా దగ్గర ఆధారాలు కూడా ఉన్నాయి.మీ బంధువులు ఆరోగ్యం బాగా లేకపోతే తెలుగుదేశం పార్టీ నాయకులను కలిసి ఏదో ఒకటి సాయం చేయాలని కోరడం వాస్తవం కాదా వర ప్రసాద్,స్థానిక సంస్థల ఎన్నికల్లో వివేకానంద రెడ్డి ని ఓడించడానికి బీటెక్ రవి కి సహకరించిన మాట వాస్తవ కాదా.మీరు ఆరోజు సహహరించారు కాబట్టే బీటెక్ రవి మాట్లాడలేదు బీటెక్ రవి విలువలతో కూడిన రాజకీయాలు చేస్తున్నాడు కాబట్టే మీ జాతకాలు బయట పెట్టలేదు,.ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం కోసం బీటెక్ రవి అహర్నిశలు కృషి చేశాడు, పోలింగ్ బూత్ లో మా ఏజెంట్ల మీద దాడులు చేసినా కూడా తట్టుకొని పులివెందులలో పట్టభద్రుడు ఎన్నికల మెజార్టీ తెప్పించిన వ్యక్తి బీటెక్ రవి .అటువంటి వ్యక్తి రాంగోపాల్ రెడ్డి ని ఓడించాలని ఎలా చూస్తాడు .బీటెక్ రవి నుంచి ఇలాగే అడ్డగోలుగా అవాస్తవాలు మాట్లాడితే సహించేది లేదు మీ బండారాలు మొత్తం బయట పెడతా ఇదే వరప్రసాద్ ఆరు నెలల క్రితం తెలుగుదేశం పార్టీ నాయకులను కలిసి ఎంపీ అవినాష్ రెడ్డిని నమ్ముకొని 2 కోట్లు నష్టపోయిన ఆదుకోండి అని తెలుగుదేశం పార్టీ నాయకులను కలిసిన మాట వాస్తవం కాదా, ఇవన్నీ మాట్లాడితే మీరు వై ఎస్ కుటుంబ సభ్యుల ఇంటి గెట్ కూడా తాకలేరు.మీ జాతకాలు మొత్తం తెలుసుని హితు పలికారు ఈ కార్యక్రమంలో నల్ల గారి భాస్కర్ రెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి అమర్ తదితరులు పాల్గొన్నారు

# పాస్ పోర్ట్ సేవలో పోలీస్ శాఖ రాష్ట్రంలో ప్రథమ స్థానం



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప జిల్లా పోలీస్ శాఖ ఘనతల పరంపరకు మరో కలికితురాయిని జతచేసింది. జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ నేతృత్వంలో స్పెషల్ బ్రాంచ్ విభాగం వివిధ వృత్తులు, ఉపాధి, విద్య కోసం ఇతర దేశాలకు వెళ్లేవారికి సకాలంలో, వేగవంతంగా పాస్ పోర్ట్ సేవలందించినందుకు రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచింది. 2024 ఏప్రిల్ నుండి 2025 మార్చి వరకూ 46,532 పాస్ పోర్ట్ దరఖాస్తులను కేవలం 3 రోజుల వ్యవధిలోనే విచారణ పూర్తిచేసి రాష్ట్రంలోనే అత్యుత్తమ పనితీరు కనబరచి గొప్ప విజయాన్ని జిల్లా పోలీస్ శాఖ అందుకుంది. విజయవాడ ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రాంతీయ పాస్ పోర్ట్ అధికారి శివహర్ష గారి చేతుల మీదుగా జిల్లా పోలీస్ విభాగం తరపున జిల్లా ఎస్.బి విభాగం డి.ఎస్.పి ఎన్.సుధాకర్ అవార్డు అందుకున్నారు, ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, ఎస్.బి ఇన్స్పెక్టర్ లు దారెడ్డి భాస్కర్ రెడ్డి,ఆర్. పురుషోత్తమ్ రాజు, పాస్ పోర్ట్ వెరిఫికేషన్ యూనిట్ కానిస్టేబుల్ జి.సుబ్బరాజు మరియు ఇతర సిబ్బంది ని ప్రత్యేకంగా అభినం దించారు. జిల్లా ఎస్.పి మాట్లాడుతూ పాస్ పోర్ట్ దరఖాస్తుల విచారణ ప్రక్రియను వేగవంతంగా, నిర్వహి ౦చడం జిల్లా పోలీసుల అంకితభావానికి, కృషికి దక్కిన గౌరవ మన్నారు. ఇదే స్ఫూర్తితో మున్ముందు జిల్లా ప్రజలకు సేవలందించేందుకు పునరంకితమవ్వాలని జిల్లా ఎస్.పి ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, ఇన్స్పెక్టర్లు దారెడ్డి భాస్కర్ రెడ్డి, ఆర్.పురుషోత్తం రాజు, పాస్ పోర్ట్ వెరిఫికేషన్ యూనిట్ కానిస్టేబుల్ జి.సుబ్బరాజు పాల్గొన్నారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తోపాటు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెల్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు పరిశీలిస్తే**

కడప అక్కాయ పల్లికి చెందిన కొండ శెట్టి చంద్రశేఖర్ తాను పక్షవాతంతో బాధపడుతున్నారని ప్రభుత్వం మంజూరు చేసే వికలాంగుల కోటాలో పెన్షన్ మంజూరు చేయాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక నందు అర్జీని సమర్పించారు. వేముల మండలం రాచకుంటపల్లి గ్రామానికి చెందిన ఉదయగిరి మస్తాన్ మా ఊరు నందు 2.92 సెంట్లు భూమి ఉందని అందులో 1.52 భూమి తమది కాదని రెవిన్యూ సిబ్బంది తెలిపారని మా భూమికి సంబంధించిన పట్టా, ఆన్లైన్ డాక్యుమెంట్స్ తమ వద్ద ఉన్నాయని దీనిపై విచారణ జరిపించి మా భూమిని మాకు ఇప్పించాలని కోరుతూ అర్జీని సమర్పించారు. పోరుమామిళ్ల మండలం అక్కల్ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన విజయమ్మ తమ పిల్లలకు తల్లికి వందనం పథకం కింద సగం నగదు మాత్రమే జమైందని పూర్తిగా నగదు జమ అయ్యేలా చూడాలని సోమవారం ప్రజా సమస్యల పరిష్కారక వేదికలో అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి వెంకటపతి,సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి జెడ్పి సీఈవో రాములమ్మ డ్వామా పిడి ఆది శేషారెడ్డి, వ్యవసాయ శాఖ జెడి చంద్ర నాయక్,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టీడ్కో గృహాలు లబ్ధిదారులకు త్వరగా అందించాలి

జమ్మలమడుగు గూడెం చెరువు పంచాయతీలో ఇళ్లను పరిశీలించిన ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి



**ఎర్రగుంట్ల జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు మండల పరిధిలోని గూడెం చెరువు పంచాయతీలో ఉన్న టీడ్కో గృహాలను అతి త్వరలో లబ్ధిదారులకు అందించే ప్రయత్నాలు చేస్తామని ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తెలియజేశారు. సోమవారం గూడెం చెరువు పంచాయతీలో ఉన్న టీడ్కో ఇండ్లను జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ టీడ్కో గృహాలను లబ్ధిదారులకు అతి త్వరలో అందించే ఏర్పాటు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. అంతకన్న ముందు మౌలిక వసతు లను కల్పించి లబ్ధిదారులకు అందించే ప్రయత్నాలు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్డీవో సాయి శ్రీ ,జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరరావు, జమ్మలమడుగు సిఐ లింగప్ప లతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గండికోటను సందర్శించిన చైర్మెన్ లంకా దినకర్



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** కడప జిల్లాలోని గండికోట ను సందర్శించిన అనంతరం ఆంధ్ర రాష్ట్ర 20 సూత్రాల కార్య క్రమముల అమలు చైర్మెన్ లంకా దినకర్ టూరిజం మరియు రెవిన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాధవరాయ దేవాలయం,గండికోట నిర్మాణంలో పెమ్మసాని వారి చరిత్ర మరువలేనిదని,అత్యంత సుందర వైభవాన్ని అద్భుత శిలా నైపుణ్యం ఇక్కడ ప్రతిబింబిస్తుందని, గండి కోట గత వైభవం సౌందర్య దృశ్యాలను ప్రత్యక్షంగా చూడటం జరిగిందని గండి కోటను అంతర్జాతీయ మౌళిక సదుపాయాల కల్పన ద్వారా అభివృద్ధి చేయాలని గండికోటకు వచ్చు పర్యాటకులకు వసతి సౌకర్యాలు కల్పించాలని రాకపోకలకు అవసరమైన రవాణా సౌకర్యాలు కల్పించాలని పర్యాటకులు వీక్షించదగిన ప్రాంతాలకు రాక పోకల రహదారుల మార్గాలను అభివృద్ధి పరచాలని గత సౌందర్య జ్ఞాపకాలు చెదరకుండా సందర్శకులకు మౌళిక సౌకర్యాలు కల్పించాలని పర్యాటకులకు సౌకర్యార్థం ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి మ్యూజికల్స్ సాంప్రదాయ వస్తువులను ఉంచాలని మిని థియేటర్ ఎర్పాటు చేసి తెలుగు భాష గొప్పదనం మేమన అన్నమాచార్య మహా కవులు రూపొందించిన గ్రంథాలను ఏర్పాటు చేయాలని పర్యాటక శాఖ ఏర్పాటు చేయబోతున్న సమాచార భవనమునమునకు వచ్చే పర్యాటకులకు వివరాలను తెలియ పరిచే విధంగా బోర్డులు ఎర్పాటు చేయాలని కోరారు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 77.92 కోట్ల రూపాయల ఎస్ ఎ ఎస్ సి ఐ ( కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు మూలధన వ్యయం కోసం ప్రత్యేక సహాయం) నిధుల వినియోగం ద్వారా పర్యాటక ప్రదేశాల అభివృద్ధి మరియు పర్యాటకులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన మౌళిక సదుపాయాల కల్పన కోసం సూచనలు ఇవ్వడం జరిగింది.ఇక్కడ పర్యాటక రంగం అభివృద్ధి కోసం 1100 ఎకరాల భూమిని రెవిన్యూ శాఖ వారు పర్యాటక శాఖకు అప్పగించారని 50 ఎకరాల భూమిని ఒబెరాయ్ హొటల్స్ వారికి కేటాయించారని మరియు అడ్వెంచర్ ట్రెకింగ్ తదితర సౌకర్యాల పైన అధికారులతో సమీక్ష జరిగింది ప్రస్తుతం 20 వేల మంది పర్యాటకులు ప్రతినెల గండికోటకు వస్తున్నారుని సరైన ప్రమాణాలతో సౌకర్యాలు కలిపిస్తే నెలకు కనీసం ఒక లక్ష మంది పర్యాటకులను ఇక్కడికి ఆకర్షించవచ్చని తద్వారా ఇక్కడ యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మరియు రాష్ట్రానికి స్థూల ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు ఈ కార్య క్రమములో టూరిజం మరియు రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# రెడ్డి సేవా సంఘం వారి సేవా నిరతి ప్రశంసనీయం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : రెడ్డి సేవా సంఘం వారి సేవా నిరతి ప్రశంసనీయమని శివోహం అన్నప్రసాద సేవా సంఘం అధ్యక్షుడు, రెడ్డి సేవా సంఘం ఉపాధ్యక్షులు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ప్రతి సోమవారం స్థానిక అగస్త్యేశ్వరాలయంలో శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే అన్నప్రసాద వితరణ లో ఈ సోమవారం రెడ్డి సేవా సంఘం వారి సహకారంతో దాదాపు 500 మంది ప్రజలకి అన్నప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో శివోహం కమిటీ ఉపాధ్యక్షులు మురుకూటి సూర్యనారాయణ, సభ్యులు విష్ణు నారాయణ, లింగారెడ్డి, రెడ్డి సేవా సంఘం సభ్యులు వెంకటేశ్వర రెడ్డి, కాశీ ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మతం పేరుతో విధి నిర్వహణలో ఉన్న ఆర్టీసీ డ్రైవర్ ను ఆటంక పరిచిన సిబ్బందిని తొలగించాలి యంపీజే డిమాండ్

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : మతం పేరుతో విధి నిర్వహణలో ఉన్న ఆర్టీసీ డ్రైవర్ ను ఆటంక పరిచిన సిబ్బందిని తొలగించాలని ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నంద్యాల జిల్లా ఆత్మకూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ డ్యూటీ నిమిత్తం శ్రీశైలంకు వెళ్లే క్రమంలో ఎప్పుడూ లేని విధంగా ఆలయ గేట్ సెక్యూరిటీ సిబ్బంది టోపి తీస్తే నే అనుమతి ఇస్తామని చెప్పారని, అందుకు అతను వ్యతిరేకించడంతో బండి ఆపాలని కానిస్టేబుల్ కోరారని, ప్రస్తుతం ఈ వీడియో వైరల్ కావడంతో ఈ విషయం గురించి డిపో మేనేజర్ తో మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (యంపీజే) తరపున ఫోన్లో మాట్లాడామని వివరించారు. ఆయన మరియు ఆర్టీసీ అధికారులు కూడా సీరియస్ గా ఈ విషయం గురించి ఆలయ ఈవోతో మాట్లాడి రెండు రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారన్నారు. మొత్తం అక్కడి సెక్యూరిటీలోని ఒక వ్యక్తి కావాలనే గందరగోళం చేస్తున్నాడని తెలిసింది. ప్రభుత్వం ఈ విషయంలో జోక్యం చేసుకొని మతసామరస్యాన్ని ఆంధ్రప్రదేశ్ లో కాపాడే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని మరియు ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావతం కాకుండా అతన్ని పై చర్యలు తీసుకొని వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

## జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి



కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ : ఆర్ఎంపిఐ, ఎంసీపీ యు పార్టీల డిమాండ్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి జగనన్న కాలనీ మౌలిక సదుపాయాలు కల్పించాలని కడప జిల్లా కలెక్టర్ వినతి పత్రం ఇవ్వడం జరిగినది. సోమవారం ఈ సందర్భంగా ఆర్ఎంపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల రమణయ్య ఎంసీపీయు జిల్లా నాయకులు సిపి నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పేదవారి కోసం జగనన్న కాలనీలో ఇంటి స్థలాలు కల్పించడం జరిగింది గత ప్రభుత్వాన్ని జగనన్న కాలనీ అభివృద్ధి చేయడంలో విప్లవం అయ్యింది ఇప్పుడున్నటువంటి కూటమి ప్రభుత్వము అయినా అక్కడ ఉన్నటువంటి ప్రజలను దృష్టిలో పెట్టుకొని మౌలిక సదుపాయాలైన కల్పించాలని రోడ్డు త్రాగునీరు విద్యుత్ సదుపాయం లేక తాగేదానికి నీళ్లు లేక అక్కడ ఉన్న ప్రజలు ట్యాంకర్లు పెట్టి బయట నుంచి తెప్పించుకుంటూ ఇబ్బందులు పడుతున్నారు లైట్లు లేక స్కూల్ కి వెళ్లే పిల్లలు చదువుకోలేక ఏ పురుగు వచ్చి కొడుతుందో తెలియక వర్షం పడితే అక్కడ కాలు పెడితే జారిపడతారో తెలియక ఇబ్బందులు పడుతున్నారు ఈ మధ్యకాలంలో అక్కడ ఉన్నటువంటి ప్రజలకు కిందపడి గాయాలైన పరిస్థితి కూడా ఉన్నాయి అక్కడి ప్రజలు దౌర్భాగ్య పరిస్థితిలో ఉన్నారని ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఇక్కడ మౌలిక సదుపాయాలు అందించాలని డిమాండ్ చేశారు.

# ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ఒక సాధారణ పరిష్కారం ఓఆర్ఎస్ ద్రావణం

## నేడు ప్రపంచ ఓఆర్ఎస్ ద్రావణ దినోత్సవం

ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : ప్రపంచ ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓఆర్ఎస్) దినోత్సవం జూలై 29న జరుపుకుంటారు. ఈ రోజున, ఓఆర్ఎస్ యొక్క ప్రాముఖ్యతను, ముఖ్యంగా విరేచనాలు మరియు వాంతులు వంటి పరిస్థితులలో నిర్జలీకరణాన్ని నివారించడంలో దాని పాత్రను గుర్తు చేసుకుంటారు. ఓఆర్ఎస్ దినోత్సవం ఎందుకు జరుపుకుంటారు?

### నిర్జలీకరణం నివారణ:

విరేచనాలు, వాంతులు వంటి వాటి వల్ల కలిగే నిర్జలీకరణాన్ని నివారించడానికి ఓఆర్ఎస్ ఎంత ముఖ్యమైనదో తెలియజేయడం ఈ రోజు ముఖ్య ఉద్దేశం. ప్రాముఖ్యతను తెలియజేయడం: ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రాణాలను కాపాడిన ఓఆర్ఎస్ యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేసుకోవడం. అవగాహన పెంచడం: పిల్లలలో అతిసారం వల్ల కలిగే మరణాలను నివారించడంలో ఓఆర్ఎస్ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం. ప్రాథమిక చికిత్స: ప్రాథమిక ఆరోగ్య సంరక్షణలో ఓఆర్ఎస్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం. ఓఆర్ఎస్ అంటే ఏమిటి? ఓఆర్ఎస్ అనేది నీరు, లవణాలు, చక్కెరలతో కూడిన ఒక ద్రావణం, ఇది శరీరంలోని ద్రవాలను మరియు ఎలక్ట్రోలైట్‌లను వేగంగా తిరిగి పొందడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా అతిసారం, వాంతులు వంటి సమస్యలతో బాధపడుతున్నప్పుడు ఇది ఎంతో ఉపయోగపడుతుంది. ఓఆర్ఎస్ యొక్క ప్రాముఖ్యత: ఓఆర్ఎస్ శరీరంలోని ద్రవాలను తిరిగి నింపడంలో సహాయపడుతుంది. అతిసారం, వాంతులు వంటి సమస్యల వల్ల కలిగే నిర్జలీకరణాన్ని నివారిస్తుంది. పిల్లలలో అతిసారం వల్ల కలిగే మరణాలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఓఆర్ఎస్ ను ఎలా ఉపయోగించాలి: ఓఆర్ఎస్ ప్యాకెట్‌లోని సూచనల ప్రకారం నీటిలో కలపాలి. తగినంత మొత్తంలో ఓఆర్ఎస్ ను తాగాలి, ముఖ్యంగా విరేచనాలు




లేదా వాంతులు అయినప్పుడు. లక్షణాలు తగ్గకపోతే వైద్యుడిని సంప్రదించాలి. ఓఆర్ఎస్ అనేది ప్రాణాలను కాపాడే ఒక సరళమైన, చవకైన చికిత్స అని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ప్రపంచ ఓఆర్ఎస్ దినోత్సవం 2025 థీమ్: "ఓఆర్ఎస్ – ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ఒక సాధారణ పరిష్కారం". నినాదం: "సిప్ స్మార్ట్, స్ట్రాంగ్ గా ఉండండి – ఓఆర్ఎస్ కు అవును అని చెప్పండి". ప్రపంచ ఓఆర్ఎస్ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత: ఓఆర్ఎస్ అనేది అతిసారం మరియు ఇతర రుగ్మతల వల్ల కలిగే నిర్జలీకరణాన్ని నివారించడానికి మరియు చికిత్స చేయడానికి ఉపయోగించే నీరు, లవణాలు మరియు గ్లూకోజ్ యొక్క సాధారణ, చవకైన మిశ్రమం, ఒక వైద్య కథనం ద్వారా నివేదించబడింది. ఓఆర్ఎస్ అనేది ప్రాణాంతకమైన నిర్జలీకరణాన్ని నివారించడానికి మరియు చికిత్స చేయడానికి సులభమైన, తక్కువ ఖర్చుతో కూడిన మరియు అందుబాటులో ఉండే మార్గం. ఓఆర్ఎస్ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం వల్ల, ఈ పరిష్కారం యొక్క ఉపయోగం ప్రోత్సహించబడుతుంది మరియు పరిశోధన మరియు అభివృద్ధికి మద్దతు ఇవ్వబడుతుంది, తద్వారా ప్రాణాలను కాపాడవచ్చు మరియు అందరికీ ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించవచ్చు.

# విద్యార్థుల సమస్యల పరిష్కారమే ఆర్‌ఎస్యు లక్ష్యం

## రాష్ట్ర అధ్యక్షులు రవి శంకర్ రెడ్డి

కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ : రెవల్యూషనరీ విద్యార్థి సంఘం ( ఆర్ఎస్యు) ఉమ్మడి చిత్తూరు జిల్లా 11 వ మహాసభ సాయి అధ్యక్షతన ఘనంగా ప్రారంభమైంది ముఖ్యఅతిథిగా వచ్చిన రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ దేశం లో ప్రధానంగా తెలుగు రాష్టాల లో వెనుకబడిన ప్రాంతాల లో విద్యా, వైద్యం, ఉపాధి తో పాటు అన్ని రంగాలు అభివృద్ధి చెందాలని 2014 జులై 5 తేది ఆర్ఎస్యు ఆవిర్భవించిందని తెలిపారు. తర్వాత అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిందని తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం అలుపెరగని పోరాటం ఆర్ఎస్యు చేసిందని అన్నారు. ఉద్యమాలు చేసే సమయంలో నిర్బంధాలను కేసులను లెక్కచేయకుండా విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన పోరాడుతున్న ఏకైక విద్యార్థి సంఘం ఆర్ఎస్యు అని తెలిపారు. ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాకుండా స్వతంత్ర విద్యార్థి సంఘ గా ఏర్పడి ఈరోజు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు,కర్ణాటకలో విస్తరించిన 42 వేల మంది సభ్యులు ఉన్న ఏకైక విద్యార్థి సంఘం ఆర్ఎస్యు అని తెలిపారు. దేశంలో కార్పొరేట్ విద్యా కు వ్యతిరేకంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ విద్యా పరి




రక్షణకు ఆర్ఎస్యు పోరాడుతుందని తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం వివక్ష లేకుండా దేశంలోని వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అన్ని రంగాలు అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా కేంద్ర ప్రభు త్వం ఇచ్చిన హామీల సాధనకు భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి కేంద్ర ప్రభు త్వానికి వ్యతిరేకంగా పోరాడుతామని తెలిపారు. విద్యార్థుల పక్షాన ఈ సమస్య వచ్చినా ముందుండి పోరాడాలని మహాసభ లో ఆర్ఎస్యు నాయ కత్వా నికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయుకులు తరుణ్ కార్తీక్, పవన్ కుమార్ రెడ్డి, హేమంత్, సుమంత్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# సెయిల్ ఆధ్వర్యంలోనే కడప ఉక్కు పరిశ్రమ ప్రారంభించాలి ఏఐఎస్ఎఫ్

## అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి ఏఐఎస్ఎఫ్

కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ : నాడు జరిగిన రాష్ట్ర విభజన సందర్భంలో రాష్ట్రానికి ప్రత్యేక హెూదా రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ కడప ఉక్కు పరిశ్రమను సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని చెప్పి నేటికీ ఏళ్లు గడుస్తున్నాయని అయితే కడప ఉక్కు పరిశ్రమ సేయిల్ ఆధ్వర్యంలో పూర్తయితే ప్రత్యక్షంగా పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని నేడు రాయలసీమలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ యువకులు హైదరాబాద్ బెంగళూరు వంటి నగరాల్లో పదికి పది ఐదు వేలకు ఉద్యోగాలు చేసుకుంటున్నారని మరికొందరు కువైట్ గల్ఫ్ వంటి దేశాలకు వెళ్లి బానిసలుగా పనులు చేయాల్సి వస్తుందని వీటన్నిటికీ విముక్తి సేయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ నిర్మాణమే అని అఖిలభారత విద్యార్థి అసోసియేషన్ ఏఐఎస్ఎఫ్ కడప జిల్లా నాయకులు బి,అనిల్ బి, ప్రసన్న కుమార్ లు అన్నారు.ఈ సందర్భంగా కడప కలెక్టరేట్ దగ్గర నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతం అయినటువంటి కడప జిల్లాలో కరువు విలయతాండవం చేస్తుందని ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక యువతి యువకులు అల్లాడిపోతున్నారని అయితే వీరికి వరంలా ఉన్నటువంటి ఉక్కు పరిశ్రమ నేటికి పాలకులు ప్రారంభించకపోవడం దుర్మార్గంగా భావిస్తున్నారు ఉక్కు పరిశ్రమ సేయిల్ ఆధ్వర్యంలో పూర్తయితే ప్రత్యక్షంగా పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని అయితే పాలకులు మారే కొద్ది శంకుస్థాపనకే పరిమితమైందని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రెండుసార్లు శంకుస్థాపన చేశారని కానీ పరిశ్రమ పనులు ప్రారంభించలేదని నేడు




కూటమి ప్రభుత్వం పది రోజుల్లోనే ఉక్కు పరిశ్రమ పనులు మొదలు పెడతామని కడప మహానాడులో చంద్ర బాబు నాయుడు హామీ ఇచ్చి రెండు నెలలు కూడా పూర్తి అయిం దని అయితే ఉక్కు పరిశ్రమ ఎటువంటి ప్రైవేట్ సంస్థలతో కాకుండా సెయిల్ ఆధ్వ ర్యంలోనే ప్రారంభి ంచాలని వారు డిమాండ్ చేశారు అదేవి ధంగా కడప జిల్లాలో కుప్పలు తెప్పలుగా వీధి వీధికి పుట్టగొడుగుల్లా ప్రైవేటు విద్యాసంస్థలు పుట్టుకొస్తున్నాయని చాలా విద్యాసంస్థలు పర్మిషన్ లేకుండా నడుస్తున్నాయని అయితే ఇందులో ప్రధానంగా మెటీరియల్ పేరుతో పేరెంట్స్ దగ్గర లక్షలాది రూపాయల వసూలు చేస్తున్నారని ఐఐటి జేఈఈ అంటూ తల్లిదండ్రులను మభ్యపెడుతూ ఫీజుల వసూలు ధ్యేయంగా పెట్టుకొని నడుపుతున్నారని టై బెల్టుల పేరుతో కూడా డబ్బులు వసూలు చేస్తున్నారని స్కూల్ క్యాంపస్ లో పుస్తకాలు అమ్మ కూడదని ఒకపక్క ప్రభుత్వం చెప్తుంటే ప్రభుత్వం చెప్పిన మాటను పక్కనపెట్టి వేలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని వీటి పైన అఖిల భారత విద్యార్థి అసోసియేషన్ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు అలాగే సరైన వస్తువులు లేకుండా ప్రభుత్వ గుర్తింపు లేనటువంటి విద్యా సంస్థల గుర్తింపు రద్దు చేయాలని లేనివిధంగా ప్రత్యక్ష దాడులు కైనా సిద్ధమని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు శంకర్ విష్ణ గణేష్ చందు రవి తదితరులు పాల్గొన్నారు.

# నఖిలి పట్టాలు కేసులో మరో ముగ్గరు ముద్దాయిలు అరెస్ట్

**కోర్టుకు హాజరపరచగా 14 రోజుల రిమాండ్ – అర్బన్ సీఐ రాజగోపాల్ యాదవ్. – అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ**

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని నకిలీ పట్టాల కేసుల పురోగతిలో భాగంగాకడప జిల్లా ఎస్ పి ఇ.జి. అశోక్ కుమార్, ఐ పి ఎస్ గారి సూచనల మేరకు మైదుకూరు డివిజినల్ పోలీస్ అధికారి జి .రాజేంద్రప్రసాద్ సూచనల మేరకు నకిలీ పట్టాల కేసులో పరారీలో ఉన్న ముగ్గురు ముద్దాయిలను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి నట్లు వారు తెలిపారు. నకిలీ పట్టాలు తయారు చేసే ముఠాకు సహకరించేవారుఅని వారు రెవిన్యూ శాఖలోవీఆర్ఏలను విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏలను గుర్తించి అదుపులోకి తీసుకొని అరెస్టు చేసికోర్టుకు హాజరు పరిచినట్లు అర్బన్ సీఐ రాజగోపాల్ యాదవ్ ఎస్ఐలు సత్యనారాయణ . జయరాం రెడ్డి సోమవారం సంయుక్తప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే గోపవరం మండలం మండల రెవెన్యూ అధికారిత్రిభువన్ రెడ్డి నకిలీ పట్టా ను గుర్తించి బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు నకిలీ పట్టాలు తయారు చేసే విధానం గుర్తు రట్టు చేసిన బద్వేలు పోలీసులు గత కొద్ది రోజుల క్రితం బద్వేల్ పట్టణంలో నకిలీ పట్టాలు తయారు చేసే విక్రయించే ముఠాను గుట్టు రట్టు చేసిన విషయం పాఠకులకు విధితమే. విచారణలో భాగంగా 13 మంది ముత్యాలను గుర్తించి వారిపై బద్వేల్ పోలీసు అధికారులు ఎఫ్ఐఆర్ నమో చేయగా వారిలో పదిమంది ముద్దాయిలను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి కోర్టుకు హాజరపరిచారు. ముద్దాయిలుగా ఉన్నటువంటి ముగ్గురు ముద్దాయిలు రెవెన్యూ శాఖలో వీఆర్ఏలగావిధులు నిర్వహిస్తున్న సిబ్బంది నకిలీ పట్టాల తయారు చేసే ముఠాకు సహకారము అందిస్తున్నారని పోలీస్ అధికారులు విచారణలో తేలడంతో విషయం తెలుసుకున్న నకిలీ పట్టా కేసులో ఉన్న ముద్దాయిలు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. వారిని అదుపులోకి అరెస్టు చేసేందుకు డిఎస్పి రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు ప్రత్యేక టీములుగా ఏర్పాటు చేసి వారు నెల్లూరు రోడ్డులో ఉన్నట్లు పోలీసు వారికి సమాచారం రావడంతో వెంటనే ముగ్గురి నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు వారు తెలిపారు. నకిలీ పట్టాల కేసులోని ముద్దాయిలుషేక్ అల్లా బకాష్ , వయస్సు 55 సంవత్సరాలు, వీఆర్ఏ, పుల్లారెడ్డిపేట, కలసపాడు గ్రామం మండలం, వై.ఎస్.ఆర్ కడప జిల్లా. వరపల్లి పెంచ లయ్య, వయస్సు 65 సంవత్సరాలు, వీఆర్ఏ (సురేపల్లి గ్రామానికి), మార్తోమా నగర్, బద్వేలు టౌన్, వై.ఎస్.ఆర్ కడప జిల్లా నివాసి. మెదిమల ఎర్రోము, తండ్రి శంకర్ సుమిత్రానగర్, బద్వేలు టౌన్, వై.ఎస్.ఆర్ కడప జిల్లా ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా వారికి 14 రోజులు రిమాండ్ విధించినట్లు వారిని రిమాండ్ నిమిత్తం కడప సెంటర్ జైల్ పంపడమైనది .తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు టిడిపికే సాధ్యం



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** బద్వేలు తాలూకా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మరియు నియోజకవర్గ ఇంచార్జ్ రితేష్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పోరుమామిల్ల పట్టణం లోని బూత్ నెంబర్ 51 లో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేయ డం కేవలం తెలుగుదేశం పార్టీ కే సాధ్యం అన్నారు. ఈ కార్యక్ర మంలో క్లస్టర్ ఇంచార్జ సీతా వెంకట సుబ్బయ్య, యూనిట్ ఇంచార్జ మొగల్ రహమతుల్లా, బూత్ ఇంచార్జ మొగల్ జిలాని బాషా, తిరుమలయ్య, ఒరుగంటి నాగరాజు, దుద్యాల మౌలాలి, గడ్డం వెంకటేశ్వర్లు, మద్దు రాముడు, నెట్టాల జమాల్ వలి (హంబి) మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లింగాల మండల వ్యాప్తంగా నాగుల చవితి వేడుకలు



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని అన్ని గ్రామాలలో నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు.సోమవారం తెల్లవారుజాము నుంచే ఒక్క పొద్దులతో 1:00 వరకు ఉదయాన్నే కాఫీ కూడా తాగకుండా ఉంటారు. అనంతరం నాగల పుట్ట వద్దకు వెళ్లి అక్కడ పూజలు చేసుకున్న అనంతరం ఓన్లీ పండ్లు, ఫలహారాలు, మాత్రమే సేవిస్తారు. సాయంత్రం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, భక్తి శ్రద్ధలతో పుట్టలో పాలు పోస్తారు. అనంతరం మరుసటి రోజు ఉదయాన్నే ఒక్క పొద్దులు విడిచి అల్పాహారం తీసుకుంటారు. అలాగే ఈ నాగల చవితి పండగ అంటే ప్రత్యేకం,ఈ పండగ ప్రత్యేకతలు ప్రతి ఇంటిలో కజ్జికాయలు, లడ్డు, కారాలు, అప్పలు, ఇలాంటివి చేసుకొని పిల్లలు పెద్దలు మహిళలు ఎంతో ఆనందంగా ఆ గ్రామాలలో ఉంటారు. అలాగే ఈ పండగకు ఇతర జిల్లాల నుండి లింగాల మండలం లోని గ్రామాలకు పెద్ద సంఖ్యలో ఎరికిలవాళ్లు పిల్లలకు సందడిలా తాటి పట్టలతో చేసిన బుట్టలు, పీకలు, ఊపరుబుడ్డలు, ఇలాంటివి మరెన్నో తీసుకొని వచ్చి ఆ గ్రామాలలో పిల్లలకు ఇచ్చి వారి తల్లిదండ్రులతో కజ్జికాయలు వేయించుకొని వెళుతూ ఎంత సందడిగా ఈ పండగ మండలంలో ఎంతో సంతోషంగా జరుపుకుంటారు. . నాగుల చవితి సందర్భంగా ప్రత్యేక పూజల ద్వారా తమ కుటుంబంలో శాంతి, కలిగి ఐశ్వర్యం నెలకొంటుందని భక్తుల నమ్మకం అని ఆ గ్రామస్తులు తెలిపారు.

## వై.వి.యూలో ఇంటర్వ్యూలు

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** యోగి వేమన యూనివర్సిటీ పీజీ కళాశాలలోని ఎమ్మెస్సీ మైక్రోబయాలజీ విభాగానికి గెస్ట్ ఫ్యాకల్టీ నియామకం కోసం ఈ నెల 31 వ తేదీ ఉదయం 10.00 గంటలకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి.శ్రీనివాస్ తెలిపారు. మైక్రోబయాలజీలో పి హెచ్‌డి, నెట్/ స్లెట్ అర్హత కలిగిన వారికి ఎంపికలో ప్రాధాన్యత ఇస్తామన్నారు. అర్హత ప్రమా ణాలు ఉన్న ఆసక్తిగల అభ్యర్థులు బయో–డేటా అలానే సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా ప్రిన్సిపల్ కార్యాలయంలో జరిగే వాక్ ఇన్ ఇంట ర్వ్యూకు హాజరు కావాలని సూచించారు. ఒక పోస్టు మాత్రమే ఖాళీ ఉంద న్నారు. వివరాలకు వెబ్సైట్ ను సందర్శించాలని ప్రిన్సిపల్ సూచించారు.

## కౌలు రైతులకు వెంటనే గుర్తింపు కార్డులు జారీ చేయాలి

**సిపిఐ కార్యదర్శి షావల్లి**



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** కౌలు రైతులకు కూటమి ప్రభుత్వం వెంటనే గుర్తింపు కార్డులు ఇవ్వాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి షావల్లి సోమవారం మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 4వవార్డ్ సచివాలయం కార్యదర్శికి వినతి పత్రం అందించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలల గడుస్తున్నా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైనదిని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుర్తింపు కార్డు లేకపోవడం వలన పంట రుణాలు, పంటల బీమా పథకం వర్తింప చేయడం లేదని. పంట నమోదు కూడా సరిగా నమోదవడం లేదని భవిష్యత్తులో వచ్చే అన్నదాత సుఖీభవ పథకం అమలు అవుతుందనే గ్యారెంటీ లేదని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో పంటలు అమ్ముకోవడానికి వెసులుబాటు కూడా ఉండదని అందువల్ల కౌలు రైతులకు వెంటనే గుర్తింపు కార్డులు జారీ చేయాలని కొరారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సచివాలయ రెవెన్యూ ఆఫీసర్ వారికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, ఏపీ రైతు సంఘం మరియు కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో ధర్నాలు చేసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. కౌలు రైతుల రక్షణ సంక్షేమం కోసం సమగ్రమైన కౌలు చట్టాన్ని తక్షణమే తీసుకురావాలని గ్రామ సభలోనే నేరుగా కౌలు రైతులను గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేయాలని దేవాదాయ, ధర్మాదాయ భూములు మరియు వివిధ ట్రస్ట్ భూములు సాగు చేసుకుంటున్నా వారికి కౌలు అగ్రిమెంట్ ప్రకారం గుర్తింపు కార్డులు జారీ చేయాలని కౌలు రైతులకు రెండు లక్షల వరకు హామీలను అందించాలని గుర్తింపు కార్డులు పొందిన భూమిలోని ప్రతి కౌలు రైతుకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింపజేయాలని ప్రకృతి విపత్తులు సంభవించి పంట నష్టం జరిగినప్పుడు ఇన్పుట్ సబ్సిడీ పంటల బీమా పరిహారం కౌలు రైతులకు అందించాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో కౌలు రైతులు పంటలను అమ్ముకోవడానికి గుర్తింపు కార్డులు లేదా సాగు ధ్రువీ కరణ పత్రాల జారీ చేయాలని కోరారు. ప్రతి ఏటా పెరుగుతున్న కౌలు రేట్లు నియంత్రించేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కౌలును పంట రూపంలో చెల్లించి అది కూడా పంట పండిన తర్వాత చెల్లి ంచే విధంగా నిబంధనలతో కూడిన చట్టం తీసుకురావాలని కోరారు.ఈ కార్య క్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, మైదుకూరు నియో జకవర్గం సహాయ కార్యదర్శి ఎస్ షావలి, మండల రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్మూర్తి, సిపిఐ పట్టణ కార్యదర్శి సుబ్బ రా యుడు, సిపిఐ దువ్వూరు మండల కార్యదర్శి రవి, కాజీపేట మండల కార్య దర్శి లక్ష్మయ్య, బేల్దారి సంగం నాయకులు వీరయ్య, భాష పాల్గొన్నారు.

## ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ జిల్లా జనరల్ సెక్రటరీ గా సురేష్ బాబు



**కడప టౌన్, మేజర్‌న్యూస్ :** ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ కడప జిల్లా జనరల్ సెక్రటరీ గా బద్వేల్ కు చెందిన బచ్చుల. సురేష్ బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నేషనల్ చైర్మన్ డా.సాయి రమేష్ తెలియ జేస్తూ ఐడెంటిటీ కార్డ్, అపాయింట్మెంట్ లెటర్, మెంబర్షిప్ సర్టిఫికెట్ ను జిల్లా చైర్మన్ కిషోర్ చేతుల మీదుగా బచ్చల సురేష్ బాబు కు అందించారు .అనంతరం సురేష్ బాబు మాట్లాడుతూ నన్ను కడప జిల్లా జనరల్ సెక్రటరీ గా ఎన్నుకొన్న నేషనల్ చైర్మన్ డా.సాయి రమేష్ కు, స్టేట్ కోఆర్డినేటర్ మద్దెల. సురేష్ బాబు కు, డిస్ట్రిక్ట్ వైస్ చైర్మన్ సి. వి. సుబ్బారెడ్డి కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ప్రతి వినియోగదారుడు మోసపోకుండా ఏదైనా వస్తువును కొనడానికి ముందు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. యాడ్ లు నమ్మి మోసపోకూడదని, మోసపోకుండా ఉండడానికి ఒకవేళ మోసపోతే ఎలా కన్స్యూమర్ ఫోరమ్ లో కేస్ వేయాలన్నారు.ఇవ్వన్నీ ప్రతి కాలేజీ కి వెళ్లి స్టూడెంట్స్ కు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి క్లుప్తంగా వివరిస్తామని చెప్పారు.ఎవరైతే ఎం. ఆర్. పి. రేట్ కంటే ఎక్కువ కు అమ్ముతుంటారో వారిపై చర్యలు తీసుకొనేలా చేస్తామని, చాలా మంది దుకాణ దారులు వెయిట్ విషయం లో లోటు పాట్లు ఉన్నాయని వాటిని కూడా త్వరలో వెళ్లి గమనించడం జరుగుతుందని తెలిపారు. త్రాగు నీరు ప్లాంట్స్ లలో ఎలాంటి సర్టిఫికెట్ లేకుండా జిల్లాలో విచ్చలవిడిగా ఇష్టమొచ్చినట్లు అమ్ముతున్నారని వాటిపై నిఘా ఉంచి జాయింట్ కలెక్టర్ ద్వారా వెళ్లి చెక్ చేసి అలాంటి వారిపై చర్యలు తీసుకోవం జరుతుందని తెలిపారు .ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు ఉమామహేశ్వర్ రావ్, కోట. సుబ్బారావు, చలపతి, శ్రీధర్ పాల్గొన్నారు.

## రోడ్డు కోసం కోనేటి వీధి ప్రజలు పోరాటం



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు గ్రామము లో కోనేరు వీధికి చెందిన గ్రామ ప్రజలందరూ సోమవారం సి. పి. యం. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్ మాట్లాడుతూ కోనేరు వీధి అనేది గత 30 సం?రాల నుండి . కోనుగోలు చేసి ఇల్లు కట్టు కొని శాస్వత గృహ నిర్మాణలు కలవు ఇంటి పన్ను, నీటి పన్ను, కరెంట బిల్లు చెల్లిం చే వారు అందు వలన ఈ వీధికి, గతంలో 15 అడుగుల రోడు నిర్వాణం చేశారు. ఈ రోడ్డు ప్రభుత్యం వారు మట్టి రోడ్డు వేసినారు . అప్పటి నుండి అదే రొడ్డు రాక పోకలు సాగిస్తున్నారు అయితే ఈమధ్య ఈ గ్రామమునకు చెందిన గర్రె ఎల్లాలు కుమారుడు గర్రె నారాయణ గ్రామమునకు చెందిన సర్వే నెంబర్ 231 ఈ వీధికి ఎదురుగా వున్న కోనేరు బావి (హ్నారువులకు) సంబంధించినది, అక్కడే వేణు గోపాల స్వామి పురాతన శిలలు 'ఉండేవి. ఇతను ఈ స్థలం నాది అని రోడ్డు వేసుకోవడానికి ముదుకెళ్తే రహదారి (రస్తా) అడ్డంగించినారు. ఇతనికి ఈ స్థలంకు ఎలాంటి హక్కు దారుడు కారు మేము పంచాయితినందు పన్నులు కట్టి, అక్కడ ప్రభుత్వం వారు గతం లో రోడ్డు వేసినారు అలాగే కులాయి పైప్ లైన్ వేసినారు అపుడు చెప్పని అభ్యంత్రం ఇపుడు రోడ్డు కు అడ్డుగా నిలుస్తున్నారు ఈ కోనేటి వీధిలో ఓసీ, బీసీ, మైనారిటీ లు నివసిస్తున్నారు తహసీల్దార్ మధురవాణి కి పై వివరాలన్నీ తెలియజేశారు అలాగే వినతి పత్రం అందజేయడం జరిగింది తహసీల్దార్ మేడం ఈ సమస్య ను పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది యం. పి. డి. ఓ. ఆఫీస్ లో మరియు పంచాయతీ సెక్రెటరీ సుజనా మేడం కు కూడా తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమం లో కోనేటి వీధి ప్రజలు సిపిఎం కేవీపీస్ జకరయ్య సిపిఎం మండలం కార్యదర్శి సగిలి గురయ్య సిపిఎం నాయకులు షేక్ నాగూర్ వల్లి షేక్ హుసేన్ పీరా నతనేయులు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుడిమే సుదర్శన్ పాల్గొన్నారు

# మద్యం తాపితే చర్యలు తప్పవు

## డాబా లను తనిఖీ చేసిన సిఐ చాంద్ బాషా



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని పలు డాబా లను సిఐ చాంద్ బాషా తన సిబ్బందితో కలిసి ఆదివారం రాత్రి తనిఖీలు నిర్వహి ంచారు . ఈ సంద ర్భంగా సిఐ డాబా ఓనర్లకు డాబానందు మద్యం సేవించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని సూచించారు. ఒకవేళ సమాచారం వస్తే తనిఖీలలో పట్టుపడితే వారి పైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని త్రీ టౌన్ సిఐ గోవింద రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక సూపర్ బజార్ రోడ్డు లోని శ్రీ విద్య జూనియర్ కళాశాలలో ఓ యువత మేలుకో పేరిట ఎస్పీ అశోక్ కుమార్, డీఎస్పీ పూతి భావన ఆధ్వర్యంలో కళాజాత, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గంజాయి లాంటి మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్ వంటి వాటి పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, అలాంటి విక్రయాలు, సేవించే వారికి దూరంగా ఉండాలన్నారు. క్రమశిక్షణతో విద్యలో రాణిస్తూ విజ్ఞానాన్ని సంపాదించేందుకు కృషి చేయాలని అదే ఉన్నతమైన స్థానంలో నిలబెడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుబ్రహ్మణ్యం, హెడ్ కానిస్టేబుల్ నరసయ్య, శ్రీవిద్య డైరెక్టర్ రామమోహన్, కళా జాగృతి టీం కరుణాకర్, ఉదయ్, మోహన్ బాబు, సుశీల, మధు, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యభిచారం కేసులో మహిళలకు కఠిన కారగారా శిక్ష

**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** ప్రొద్దుటూరు పట్టణ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యభిచారం నిర్వహిస్తున్న షేక్ హసీనా బిబి కి ఏడు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష మరియు 12 వేల రూపాయలు జరిమానా విధిస్తూ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు జడ్జి శ్రీమతి షేక్ ఫైజున్నిసా సోమవారం తీర్పు ఇచ్చారు. వివరాలకు వెళితే 25.07.2015 సంవత్సరంలో ప్రొద్దుటూరు వన్ టౌన్ సిఐ మహేశ్వర్ రెడ్డి కి వచ్చిన సమాచారం మేరకు తన సిబ్బంది తో పొద్దుటూరు వసంతపేటలోని డోర్ నెంబర్ 26/31 నందు వ్యభిచారం నిర్వహిస్తున్న షేక్ హసీనా అలియాస్ బిబి, ఈ కేసులో రెండవ ముద్దాయి అయిన విటుడు ఇల్లూరు మల్లికార్జున్ రెడ్డి వయసు 31 సంవత్సరాలు తండ్రి వెంకటసుబ్బారెడ్డి పెనికలపాడు గ్రామము ముద్దనూరు మండలం లను ప్రొద్దుటూరు 1 టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు రిజిస్టర్ చేసి ముద్దాయి లను అరెస్టు చేసి కోర్టుకు హాజరపరచడమైంది,, సోమవారము సీనియర్ సివిల్ జడ్జి ముద్దాయిల మీద విచారణ జరిపి శిక్ష విధించడం జరిగింది, సాక్ష్యాధారాలతో నేర నిరూపణ చేసిన సిబ్బందిని కడప జిల్లా ఎస్పీ ఈ జి అశోక్ కుమార్ అభినందించారు.

# అభివృద్ధికి కృషి చేస్తా

## ఎంపీడీవోగా కెజియ బాధ్యతలు స్వీకరణ



**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం మండల ఎంపీడీవోగా మండల పరిషత్ కార్యాల యంలో సోమవారం ఎల్ కేజియ పదవి బాధ్యతలు స్వీకరించారు, ఇక్కడ ఎంపీ డీవో గా పనిచేస్తున్న ఖాదర్ భాషా శిక్షణ నిమిత్తం సెలవులపై వెళ్ళగా ఆ స్థానంలో కేజీయాను పూర్తి అదనపు బాధ్యతలు ఎంపీడీవో గా నియమించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమలాపురం మండల అభి వృద్ధి కోసం కృషి చేస్తానన్నారు, గ్రామ స్థాయి లో ఏ సమస్యలు ఉన్న తమ వద్దకు వస్తే అదేవిధంగా సర్పంచ్ ఎంపీ టీసీ జడ్పీటిసి స్థానిక నాయకుల సహాయ సహకారాలతో కమలాపురం అభి వృద్ధి కోసం పాటుపడతానని ఆమె తెలిపారు ముఖ్యంగా పారిశుద్ధ్యం త్రాగు నీరు వీధిలైట్లు తదితర సమస్యలపై పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తానన్నారు.

# ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అభివృద్ధి చూసి వారి వెంట మా అడుగులు

## రఘురామిరెడ్డితో మాకుటుంబానికి 60 ఏళ్ల అనుబంధం-బి-మఠం ఎంపీపీ



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తో మాకు 60 ఏళ్ల అను బంధం ఉందని,అయితే బ్రహ్మంగారిమఠం అభివృద్ధి కావాలనే కాంచతోనే నేను టిడిపి పార్టీ లోకి పోతున్నట్లు బి.మఠం ఎంపీపీ వీరనారాయణరెడ్డి పేర్కొన్నారు.సోమవారం ఆయన మండల కేంద్రంలోని యోగి వేమారెడ్డి అన్నదాన సత్రం నందు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమ్మేళనానికి మండలంలోని వైఎస్ఆర్సిపి ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పదవుల కోసం ప్రాకులాడటం లేదని బ్రహ్మంగారిమఠం అభివృద్ధిని కాంక్షించే పార్టీ మారటానికి కారణమన్నారు. తాను వైఎస్ఆర్సిపి లో ఉన్నప్పుడు గ్రామాలాభివృద్ధికి నిధులు వచ్చేవి కాదన్నారు. ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామాలను అభివృద్ధిపరిచేందుకై నిధులు మంజూరు అవుతున్నా యన్నారు.నేను మఠం అభివృద్ధి కొరకు గతంలోనూ పాటుపడ్డానని, అయితే ప్రస్తుత ఎమ్మెల్యే కూడా అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాడు కాబట్టే నేను ఆయనకు ఆకర్షితును అయ్యానన్నారు. ఇలా ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు కొరకు ఎమ్మెల్యే కృషి చేస్తుంటే ఆయనకు మద్దతు ఇవ్వాలనే ఉద్దేశంతోనే నేను పార్టీ మారుతున్నానని ఆయన ఉద్ఘాటించారు. నేను మండలంలో ఎవరిని నా వెంట రమ్మని ఒత్తిడి చేయడం లేదని,నా మీద నమ్మకంతో వచ్చే ఏ ప్రతి కార్యకర్తకు నేను అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు.నేను నా ఆర్థిక పరిస్థితి కారణంగా పార్టీ మారుతున్నా ననడంలో కూడా ఏకీభవిస్తున్నానన్నారు. నేను ఎవరి పేర్లు చెప్పను కానీ, నేను ఎవరి జోలికి పోవడం లేదని,అయితే కొందరు నా మీద ఏవేవో అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని,అలా మాట్లాడితే నేను ఎంతటికైనా తెగిస్తానని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారిమఠం టౌన్ ఎంపీటీసీ మనోహర్ చారి, తోట్లపల్లె ఓబుల్ రెడ్డి, పలుగురాళ్లపల్లె లలితమ్మ, రేకులకుంట రాజా నాయుడు, సోమిరెడ్డి పల్లె సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, గోడ్లవీడు సర్పంచ్, నేలటూరు సర్పంచ్ సుబ్బరామిరెడ్డి, భాస్కర్ రెడ్డి, మాజీ సింగిల్విండ అధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ మన్యం శంకర్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ సభ్యులు నారాయణ రెడ్డి, మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు,ఆయన అభి మానులు, కార్యకర్తలు, బంధువులు పాల్గొన్నారు.

# జమ్మలమడుగులో సౌర విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ



**ఎర్రగుంట్ల జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలో సున్నపు రాళ్లపల్లె వద్ద 400 మెగా వాట్ల సౌర విద్యుత్తు కు జేఎస్డ బ్ల్యు ఎనర్జీ సంస్థకు అనుమ తిస్తూ సోమ వారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఈ సౌర విద్యుత్తు ప్రాజెక్టు ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద రాష్ట్ర ప్రభుత్వం జేఎస్డబ్ల్యు సంస్థ కు అప్పగించింది. కడప జిల్లాలో జమ్మల మడుగు మండలంలోని సున్నపురాళ్లపల్లె వద్ద, అలాగే అనంతపురం, సత్య సాయి జిల్లాలలో కలిపి జేఎస్డబ్ల్యు సంస్థ మొత్తం 1050 మెగావాట్ల సామ ర్థ్యంతో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అను మతులు ఇచ్చింది. ఈ మేరకు రాష్ట్రప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ విజయానంద్ ఉత్తరంలో జారీ చేశారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందచేత



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరు గ్రామంలో ఈనెల 25వ తేదీన దువ్వూరు గ్రామానికి చెందిన ఆర్యవైశ్య కులానికి చెందిన శ్రీ రామ్ వెంకటసుబ్బమ్మ అనారోగ్యం వల్ల మృతి చెందడంతో ఆమె కుటుంబానికి మహాప్రస్థానం కింద వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో 25 వేల రూపాయలు నగదు ను దువ్వూరు వాసవి క్లబ్ ప్రెసిడెంట్ పేర్ల శేషయ్య మరియు వాసవి క్లబ్ సభ్యులు రాష్ట్ర సభ్యులు పాల్గొని ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వాససి క్లబ్ రాష్ట్ర నాయకులు, మరియు వాససి క్లబ్ సభ్యులు పాల్గొని బాధిత కుటుంబానికి సహాయం అందజేశారు

# నేడు శ్రీ ఈశ్వరి దేవి అమ్మవారి 332వ జయంతి మహోత్సవం



**బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్ :** శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ధర్మపత్ని శ్రీమాతా గోవింద మాంబ మహాదేవి దివ్య అనుగ్రహంతో వీరి కుమారుడైన పూజ్యశ్రీ గోవిందస్వామి వారి ధర్మపత్ని శ్రీమాతా గిరిమాంబ దంపతుల ప్రధమ పుత్రికగా పరమేశ్వరి స్వరూపిణి, జగన్మాతగా ఖ్యాతిగాంచి వీరబ్రహ్మేంద్రస్వామి ఆధ్యాత్మిక వారసురాలుగా సాక్షాత్ పరమేశ్వరి శ్రీ ఈశ్వరి దేవి మఠం. అమ్మవారి అనుజ్ఞతో భక్తజన సహకారంతో స్వస్తిశ్రీ విశ్వవ సు నామ సంవత్సర శ్రావణ శుద్ధ పంచమి పర్వదినం తేదీ. 29 -07-2025 మంగళవారం రోజున శ్రీ ఈశ్వరి దేవి మఠము నందు పూజ శ్రీ మఠాధిపతులు శ్రీ వీర శివకుమార్ స్వామి ఆధ్వర్యంలో కార్య నిర్వహణాధికారి శ్రీ బి. వి జగన్మోహన్ రెడ్డి పర్యవేక్షణలో భక్తజన ద్రవ్య సహకారంతో అత్యంత వైభవముగా జరుగును. కావున భక్తులందరూ అమ్మవారి జయంతి మహోత్సవాలలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదములు స్వీకరించి అమ్మవారి దివ్య ఆశీస్సులతో తరించగలరని కోరుచున్నాము. శ్రీ ఈశ్వరీదేవి మఠం విద్యుత్ దీప అలంకరణ చేశారు.

# ఎస్ కే ఆర్ ప్రభుత్వ కళాశాలలో మొక్కలు నాటిన కళాశాల బృందం




**కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఎస్ కే ఆర్ ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో మొక్కలు నాటే కార్యక్రమం బొటనీ డిపార్ట్‌మెంటు ప్రపంచ పర్యావరణ పర్యా వరణ సం రక్షణ సందర్భంగా ఆధ్వర్యంలో ప్రారం భించారు. ఈ కార్య క్రమంలో ఈరోజు తమల పాకు, వైల్డ్ ఆనియన్, బంతి, మోదుగ మొదలగు మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు బొటాని అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ విధంగా ప్రతిరోజు కొన్ని మొక్కలను విద్యార్థినుల ద్వారా నాటించి వాటిని వారికి అప్పజెప్పి సంరక్షించే విధంగా చేయుచున్నారు.

# అల్లాడుపల్లి శ్రీ వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు



**చాపాడు మేజర్‌న్యూస్ :** శ్రీ భద్రకాళీసమేత వీరభద్రస్వామికి సోమ వారం నాగులచవితి సంద ర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అలం కరణలు చేశారు. సోమవారం తెల్లవారుజాము నుండి అర్చనలు, పూజలు నిర్వహి ంచారు. నాగుల చవితి పండగదినం కాబట్టి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామి వారిని దర్శిం చుకున్నారు .అక్కడికి వచ్చిన భక్తులకు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పెరుగు వీర నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో అన్నధాన కార్యక్రమం నిర్వహించారు.